1

నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక

నల్లగొండ

గురువారం ఏప్రిల్ 10, 2025 www.navatelangana.com

మద్దతుకు.. మంగళం



- యాసంగిలో అమలు కానీ మద్దతు ధర
- పచ్చి గింజ, తేమ, డ్రై సాకుతో ధర తగ్గింపు
- రైతులకు మోసం.. మిల్లర్లకు లాభాలు
- కొనుగోళ్లు జరగని ప్రభుత్వ కేంద్రాలు
- పక్షం రోజుల్లో ముగియనున్న సీజన్
- పట్టించుకోని అధికారులు

ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు మద్దతు ధరకు అందక అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ యాసంగి సీజన్ ప్రకృతి వైపరీత్యం నష్టం కలిగించగా మిల్లర్లు ధాన్యానికి ధర తగ్గించి అన్నదాతలకు ఆర్థికంగా దెబ్బతీశారు. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పు, విత్తనాల లోపం కారణంగా పెద్ద ఎత్తున పంటలు దెబ్బతిన్నాయి. వరి కంకులు తొందరగా పెరగడం, వరి గింజలు గట్టిపడకపోవడంతో అన్నదాతలకు తీవ్ర నష్టం కలిగించింది. కొందరు అత్యధికంగా యూరియాను వాడి పంట దిగుబడి తగ్గించుకోగా, మరికొన్ని చోట్ల ముందస్తుగా పంట చేతికి రావడంతో దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. అష్ట కష్టాల మీద పంట చేతికి వచ్చినా తీరా అమ్ముకునే సమయంలో మిల్లర్ల చేతిలో అన్నదాతలు నష్టపోవాల్సి వస్తుంది. పంటకు మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఈ యాసంగి సీజన్లో గింజ ధాన్యాన్ని కూడా మద్దతు ధర ఇచ్చిన పాపాన పోలేదు. ధాన్యంలో తేమ ఎక్కువగా ఉందని, పచ్చి గింజ ఉందని ఒక్క పక్కా చెబుతూ మరో పక్కాడ్రై అధికంగా ఉన్నదని సాకులు చెప్పి ధర పూర్తిగా తగ్గిస్తున్నారు. మద్దతు 200 నుంచి 300 రూపాయలు ధర తగ్గించి మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేశారు.

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12.73 లక్షల ఎకరాలలో వరి పంట సాగు చేశారు. నల్గొండ జిల్లాలో 5.11 లక్షల ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో 4.82 లక్షల ఎకరాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2.80 లక్షల ఎకరాలలో వరి పంట సాగు పోయింది ఇందులో అత్యధికంగా 70శాతం సన్న రకం దాన్యాన్ని పండించారు. ప్రధానంగా జె ఎస్ ఆర్, చిట్టి పొట్టి, చింట్లు, 101, కావేరి, అంకూర్, పద్మ, జై శ్రీరామ్, హెచ్ఎంటి తోపాటు మరో 20 నుంచి 30 రకాల కంపెనీలకు చెందిన సన్నరకం విత్తనాలను సాగు చేశారు. నల్గొండ జిల్లాలో 3.21 లక్షల ఎకరాలలో సన్న ధాన్యం సాగు చేశారు. దీనికి గాను 44.21లక్షల క్వింటాల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా చేశారు. సూర్యాపేట జిల్లాలో సుమారు 35 లక్షల క్వింటాళ్ల యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 లక్షల క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు.

ప్రభుత్వ కేంద్రాల్లో జరగని కొనుగోలు

రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వం ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కేంద్రాలనే ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. 17 శాతం తేమలోపు ఉన్న ధాన్యానికి ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయిస్తే గ్రేడ్ వన్ ధాన్యానికి 2,320 రూపాయలు మద్దతుతో పాటు అదనంగా 500 రూపాయలు బోనస్‌తో కలిపి రూ.2,820 ఇస్తామని ప్రకటించింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కేంద్రాలను ప్రారంభించినప్పటికీ కొనుగోలు ఎక్కువగా జరగడం లేదు. నల్గొండ జిల్లాలో 375 కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా ఇప్పటివరకు కేవలం 180 కొనుగోలు కేంద్రాలు మాత్రమే ప్రారంభించారు. ఇప్పుడు వరకు కేంద్రాలకు సుమారు 85 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రాగా కేవలం 10 వేల మెటిక్ టన్నుల దాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. సూర్యాపేట యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. 90 శాతం మంది రైతులు ధాన్యాన్ని మిల్లులకే అమ్ముకుంటున్నారు. ఇప్పటివరకు మిర్యాలగూడ లో ఉన్న మిల్లులలో సుమారు నాలుగు లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు సమాచారం.

క్వింటాకు రూ. 300 ధర తగ్గింపు

ఉమ్మడి నల్గొండ జిల్లాలో అత్యధికంగా నల్గొండ సూర్యాపేట జిల్లాలో రైస్ మిల్లులు ఉన్నాయి. ఈ రెండు జిల్లాల్లో కలుపుకొని సుమారు 300 పైగా రైస్ మిల్లులు ఉండగా సన్న రకం ధాన్యం ఇక్కడే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడ మిల్లర్లు సిండికేటుగా మారి వంతుల వారిగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. సన్న రకం ధాన్యానికి 2320 మద్దతు ధర ఉండగా 2000 నుంచి 2100 కు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. క్వింటాల్ 200- 300 తగ్గించి ధర వేస్తున్నారు. మిల్లర్లు చెప్పిందే ధరగా ఇక్కడ అమలు అవుతుంది. ప్రస్తుతం అకాల వర్షాలు, జల్లులు కురుస్తుండడంతో రైతులు ఆందోళన చెంది తమ దాన్యానికి ఆదరాబాదుగా తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. మిల్లర్లు ధాన్యం పచ్చిగా ఉందని పచ్చ గింజ అధికంగా ఉందని, మరోపక్క ధాన్యం డ్రై గా ఉంటే డ్రై ఉందని సాకులు చెప్పి ధర తగ్గిస్తున్నారు. అదేవిధంగా హెచ్ఎంటి దాన్యం మాత్రం ఎవరు కూడా కొనడం లేదు. ఈ రకం ధాన్యానికి కేవలం రూ.1900 నుంచి 2 వేలకు మించి ధర వేయటం లేదు. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల దానికి సమానంగా ఉన్న హెచ్ఎంటి బియ్యానికి మార్కెట్లో ధర పడిపోయింది. దీంతో మిల్లుల వద్దకు వచ్చిన హెచ్ఎంటి రకం ధాన్యానికి ధర తక్కువ చేసి కొనుగోలు చేస్తున్నారు. జై శ్రీరామ్ వంటి ఫైన్ క్వాలిటీ ధాన్యం రైతులను మచ్చిక చేసుకొని, మాయమాటలతో టీ, కాఫీ, కూల్ డ్రింక్, ఇతర పానీయాలు తాపీ తాము అనుకున్న ధరకు రైతు విక్రయించేలా చేస్తున్నారు. దీనితో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. రైతులకు మద్దతు ధర ఇప్పించాల్సిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ ఉమ్మడి జిల్లాలో 80% ధాన్యం అమ్మకాలు పూర్తయ్యాయి మరో వారం పది రోజుల్లో సీజన్ పూర్తి కానుంది.



ఈ ఫొటోలో కనిపిస్తున్న రైతు పేరు తిప్పర్తి మండలం ఎల్లమ్మ రెడ్డిగూడెం గ్రామానికి చెందిన సైదులు. బుధవారం రెండు ట్రాక్టర్ల చింటూ రకం ధాన్యాన్ని మిల్లుకు తీసుకొస్తే పచ్చి గింజ ఉందని సాకుతో క్వింటాకు 2100 మాత్రమే ధర వేశారు. ధర పెంచమని ఎంత ప్రాధేయపడినా ఇష్టముంటే అమ్ము లేకుంటే వెళ్ళిపో అని చెప్పారు. రెండు మూడు మిల్లులు తిరిగి చివరికి ఆ రేటుకే ధాన్యాన్ని అమ్ముకున్నారు.



ఈ ఫొటోలో కనిపిస్తున్న రైతు దామరచర్ల మండలం దిలావూర్పూర్ గ్రామానికి చెందిన నరసింహారెడ్డి. ట్రాక్టర్ ధాన్యాన్ని అమ్ముకునేందుకు సాగర్ రోడ్డులోని ఓ మిల్లు వద్దకు బుధవారం వచ్చారు. చింటూ రకం ధాన్యం నాణ్యతగా ఉన్నప్పటికీ డ్రై ఎక్కువగా ఉందని సాకు చూపి 2180 రూపాయలు మాత్రమే ధరవేశారు. ఇదేమిటి అని అడిగితే ఇష్టముంటే అమ్ము లేకుంటే పో అని దాబాయిస్తున్నారు. గత్యంతరం లేక ధాన్యాన్ని అమ్ముకున్నా.. అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.



హెచ్ఎంటి కు మార్కెట్ లేకపోవడంతోనే కొంటలేం

మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిర్యాలగూడ

ప్రభుత్వం పేదలకు రేషన్ షాప్‌ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. ఆ బియ్యం హెచ్ఎంటి లకు సమానంగా ఉంది. దీంతో మార్కెట్లో ఆ బియ్యానికి 400 పైగా ధర తగ్గిపోయింది. మార్కెట్లో డిమాండ్ లేకపోవడంతో హెచ్ఎంటి రకం ధాన్యాన్ని తక్కువగా కొనుగోలు చేస్తున్నాం. మిగిలిన జైశ్రీరామ్, చింట్లు, జెఎస్ఆర్ ఇతర సన్న రకంధాన్యానికి దాదాపు మద్దతు ధర ఇస్తున్నాం. మిల్లుల వద్దకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తున్నాము. ప్రతిరోజు ఏడు నుంచి ఎనిమిది వేల ట్రాక్టర్ల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాం. అకాల వర్షాలు వస్తాయని భయంతో రైతులు నాలుగైదు రోజులు ముందుగానే పంటలను కటింగ్ చేస్తున్నారు దానివల్ల ధాన్యంలో తేమ, పచ్చ గింజ ఎక్కువగా వస్తుంది. ఈ సీజన్లో దాదాపు మద్దతు ధరతోనే ధాన్యాన్ని కొనుగోలు చేశాం.



అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

వీరేపల్లి వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు

మిల్లుల వద్దకు వచ్చిన అన్ని రకాల ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయాలి. తేమ, పచ్చి గింజ, డ్రై అధికంగా ఉందని సాకులు చెప్పి ధర తగ్గించవద్దు. ముఖ్యంగా హెచ్ఎంటి రకం ధాన్యాన్ని కూడా ఎక్కువ మంది రైతులు సాగు చేశారు. మార్కెట్లో ఆ ధాన్యానికి డిమాండ్ లేదని కొనుకపోవడం సరైనది కాదు. ఎక్కువ మిల్లులు హెచ్ఎంటి రకంగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలి. వీటిని కూడా మద్దతు ధర తో కొనుగోలు చేయాలి. సన్న రకం దాన్యానికి మద్దతు ధర తగ్గకుండాకొనుగోలు చేయాలి. విల్లుల వద్దకు వచ్చిన దాన్యం ట్రాక్టర్లను వెంటనే కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ కేంద్రాలలో ఎక్కువగా ధాన్యం అమ్ముకునేలా రైతులను ప్రోత్సహించాలి.



కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్లు

- తేమ, తాలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనం ప్రారంభం

నవతెలంగాణ నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కొనుగోలు కేంద్రాలలో తాగునీరు,ఓ ఆర్ఎస్ పాకెట్లు ,టెంటు, కుర్చీలు వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని, తేమ, తాలు లేకుండా నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, వెలిమినేడు, పెదకాపర్తి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి ప్రారంభించారు. . వెలిమినేడులో 22 లక్షల రూపాయల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొంత నిధులతో నిర్మించిన భవనాన్ని స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలులో భాగంగా 384 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని,అన్ని కొనుగోలు కేంద్రాలలో తాగునీరు,ఓ ఆర్ఎస్ పాకెట్లు ,టెంటు, కుర్చీలు వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో మొత్తం 50 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, 45 దొడ్డు ధాన్యం కేంద్రాలు, 5 సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం సాధారణ ధాన్యం రకానికి ప్రకటించిన మద్దతు ధర 2300, గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2,320 రూపాయలతో పాటు, సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ ను పొంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైస్ మిల్లర్లు, రైతులకు తాలు ,తేమ సమస్యలు రాకుండా ఆటోమేటిక్ ప్యాడి క్లీనింగ్ మిషన్లు ఏర్పాటు చేశామని, అంతేకాక మాన్యువల్ ప్యాడీ క్లీనింగ్ మిషన్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా సహకార అధికారి పత్యానాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అమృత్ పథకంతో ఇంటింటికి మంచినీరు

- మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగొని రజిత

నవ తెలంగాణ -నకిరేకల్

అమృత్ పథకంతో ఇంటింటికి మంచినీరు అందించనున్నట్లు నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో అమృత్ పథకం కింద ఇంటింటికి మంచినీళ్ల అందజేసే పైప్ లైన్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లుయాసారపు లక్ష్మి-వెంకన్న, బానోతు వెంకన్న, కందాల బిక్షం రెడ్డి, మట్టిపల్లి కవిత- వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.





గ్యాస్, పెట్రోల్ ,డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని జప్తి వీరప్పగూడెం, ఉట్లపల్లి, యాదగిరి పల్లి,, బాదులాపురం గ్రామాలలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లె వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. వెంటనే ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కన్నెకంటి రామకృష్ణ, ఉన్నం వెంకటేశ్వర్లు, వస్కుల సూర్యం, సీతారాములు, నీరజ, నాగరాజు,ఆంజనేయులు, నాగ హుస్సేన్, వెంకన్ననరేష్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ :కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై రూ .50 పెంచడాన్ని



నిరసిస్తూ సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మెయిన్ సెంటర్ లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడారు. బీజేపీఅధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారంగా పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు చెన్న బోయిన నాగమణి, బౌరోజి ఇందిరా, ఒంటె పాక కృష్ణ, సాకుంట్ల నరసింహ, ఏర్కలి అంజయ్య, పాలడుగు పరమేష్, బండమీది ఎల్లయ్య, ఏర్పుల తాజేశ్వర్, పన్నాల శశికళ, గుడుగుంట్ల బుచ్చి రాములు, మేడి వెంకటయ్య, ఆదిమల్ల సుధీర్, గంధ మల్ల బాలస్వామి, వెంకటయ్య, జమదగ్ని పాల్గొన్నారు.

నల్లగొండ : బుధవారం ఆర్టీసీ కాలనీలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధర50 రూపాయలను ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) పట్టణ నాయకురాలు పద్మ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కట్టెల పొయ్యి పెట్టి ఖాళీ సిలిండర్ తో నిరసన వ్యక్తం చేసి. ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరను 50 రూపాయలు పెంచడం మూలంగా పేద మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్ ధర లను తగ్గించే వరకు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు గుండాల నరేష్, బొల్లు రవీందర్, శాఖ కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శి సునీత, జయశ్రీ, అంతమ్మ, నరేందర్, పద్మజ్యోతి, స్వరూప, మౌనిక పాల్గొన్నారు.



నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలి




నవతెలంగాణ -క్లాక్ టవర్

ఆదర్శ ప్రజా నాయకులు, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, నారి ఐలయ్య పిలుపునిచ్చారు. బుధవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో నర్రా రాఘవరెడ్డి 10వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. రేషన్ కార్డులు, అన్ని రకాల పెన్షన్లు, ఇండ్లు ఇండ్ల స్థలాలు ఎప్పటి వరకు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇచ్చి సన్న బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను కూడా ఇవ్వాలన్నారు. ప్రజా ప్రతినిధి అంటే నర్రా రాఘవరెడ్డి లాగా నిబద్ధత కలిగి ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, నర్రా రాఘవరెడ్డి పేరుతో షుగర్ బిపి ఫిట్స్ పక్షవాతం రోగులకు మందులు ఇస్తున్నామని చెప్పారు. ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభకు పుచ్చకాయల నర్సిరెడ్డి అధ్యక్షత వహించగా ఆ పార్టీ జిల్లా నాయకులు బండా శ్రీశైలం, గంజి మురళీధర్, ఎండి సలీం, ఊట్కూరు నారాయణరెడ్డి, దండంపల్లి సత్తయ్య, నలుపరాజు సైదులు, అనురాధ, తుమ్మల పద్మ, పరిపూర్ణ చారి, కోట్ల అశోక్ రెడ్డి, కుంభం కృష్ణారెడ్డి, నరేష్, బొల్లు వసంత కుమార్, రవీ, లింగయ్య, సైదాచారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాఘవరెడ్డి స్ఫూర్తితో ఇళ్ల స్థలాల సాధనకై పోరాడుదాం

సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాల సాధించేవరకు ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆ పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం పిలుపునిచ్చారు బుధవారం నర్రా రాఘవరెడ్డి 10వ వర్ధంతి సందర్భంగా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 20వ



వార్డు పెద్దబండ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పేదల హక్కుల కోసం పోరాడిన మహానేత అని కొనియాడారు. ఎస్ఎల్బీసీ కాలువ సాధన కోసం నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా కావడం కోసం కృష్ణ నీటిని నలగొండ జిల్లా తెప్పించడానికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, శాఖ కార్యదర్శి పాక లింగయ్య, మహిళా శాఖ కార్యదర్శి మెడిశెట్టి లింగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు సలివొజు సైదాచారి, గుండాల నరేష్, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, నోముల యాదయ్య మన్నె శంకర్ తెలకపల్లి శ్రీను, బొంతు కృష్ణయ్య, బోళ్ల రమేష్, పాక మల్లయ్య కోట సైదులు, పాక పరమేష్, దోరేపల్లి సైదులు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




నకిరేకల్ :ఆదర్శ ప్రజా ప్రతినిధి నర్ర రాఘవరెడ్డి అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ పేర్కొన్నారు.. బుధవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో రాఘవరెడ్డి పదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన ప్రజాప్రతినిధి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, అలాంటి నాయకులలో నర్రా రాఘవరెడ్డి ఒకరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య, చెన్న బోయిన నాగమణి, బహు రోజు ఇందిరా, వంటేపాక కృష్ణ, సాగుంట్ల నరసింహ, అక్కనపల్లి సైదులు, పాలడుగు పరమేష్, బండమీది ఎల్లయ్య, జి. బుచ్చి రాములు, పన్నాల శశికళ, తాజేశ్వర్, బాలస్వామి పాల్గొన్నారు.

మండలంలోని మంగళపల్లి గ్రామంలో నర్ర రాఘవరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు బి. ప్రకాష్ రావు, పైల్ల లింగయ్య, మండల కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య, గ్రామ శాఖ కార్యదర్శి మర్రి ఎల్లయ్య, మాజీ సర్పంచ్ దోరేపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో ..

మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం శాలిగౌరారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చలకాని



మల్లయ్య, నాయకులు మక్కా బుచ్చి రాములు, సైదుల శ్రీను, కల్లూరి లింగయ్య, ఎస్. కె . ఇస్మాయిల్, డెంకెల లింగయ్య, బెల్లం వెంకటయ్య, గుండ్ల అంజయ్య పాల్గొన్నారు.

మునుగోడు : నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నర రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి



ఆ పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్ , వరికుప్పల ముత్యాలు , యాసరాణి శ్రీను, వేముల లింగస్వామి , యాట యాదయ్య , నరేష్ తదితరులు ఉన్నారు.

చండూరు : నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ



సభ్యులు మోగుదాల వెంకటేశం,చిట్టి మల్ల లింగయ్య,నేర్మట గ్రామ శాఖ కార్యదర్శి బల్లెం స్వామి, సిపిఎం నాయకులు ఈరటి వెంకటయ్య, యాదయ్య, నరసింహ, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, కావలి బిక్షం, దోటి జగన్, కావలి చిరంజీవి, గాలెంక నరేష్, సాయం శేఖర్, పాశం శేఖర్, బొమ్మర గోని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ(ఎం) మండల



కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం నాడు నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా నార్కట్ పల్లి బస్టాండ్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్,ఆమనగంటి ఐలయ్య, దండు రవి, బోల్లెద్దు సైదులు, రెడ్డిపల్లి రఘు, నాయకులు అర్థం శ్రీనివాస్,మహమ్మద్అలీ, గోపీనాథ్, యాదగిరిరెడ్డి, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కట్టంగూర్ : సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు,మాజీ శాసనసభ్యులు నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని బుధవారం మండల కేంద్రంలో అమలవీరుల స్మారక భవనంలో



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, నాయకులు జాల రమేష్, చిలుకూరి సైదులు, కట్ట బక్కయ్య, ఆదిమల్ల సుధీర్, యాదయ్య శ్రీను,నాగయ్య మల్లేష్ ఉన్నారు.

నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి : కామ్రేడ్ నర్రా రాఘవరెడ్డి జీవితం నేటి రాజకీయ నాయ కులకు, యువ తకు ఆదర్శ ప్రా య ం వ ం ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో బుధవారం నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్,జిట్ట సరోజ,జెల్లల పెంటయ్య, మండల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, రాచకొండ శ్యాం సుందర్, శీలా రాజయ్య,నెలికంటి నర్సింహ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,కల్లూరి కుమారస్వామి, మెట్టు నర్సింహ, పంది నరేష్, మాదరగోని వెంకన్న, కోనేటి రాములు, కందగట్ల గణేష్, గ్రామ మాజీ సర్పంచ్ బూరుగు క్రిష్ణ వేణి, కార్యదర్శి శ్రీను, వివిధ ప్రజా సంఘాల నాయకులు నర్రా కిశోర్ రెడ్డి, రమేష్, శేఖర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



వెలిమినేడు లో.....నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి పలువురు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్, నెలికంటి నర్సింహ,అరూరి శంభయ్య, వెంకట్రామయ్య, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం | ఏప్రిల్ 10, 2025 | www.navatelangana.com

ప్రతి కుటుంబానికి అండగా మేమున్నాం

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ 13వ వార్డుకు చెందిన పత్తేపురం ఎల్లమ్మ ఇటీవల అరోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ పరామర్శించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కందుకూరి బాబు,మాజీ కోఆప్షన్ మెంబర్ సభ్యులు ఎస్కే పాషా,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమేశ్,వెంకన్న, పవన్,శోభన్,అర్జిత్,జీవన్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ-నూతనకల్



ఇటీవల మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామానికి చెందిన షేక్ సలీం ప్రమాదవశాత్తు గాయపడి, అనారోగ్యంతో బాధపడుతున్నది. కుటుంబానికి డిఆర్డిఏ సెర్ప్ ద్వారా స్త్రీ నిధి క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సిఎస్ఆర్ కార్యక్రమం ద్వారా అందించే 25 వేల చెక్కును తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి బుధవారం సలీమా కుటుంబ సభ్యులకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు గారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, స్త్రీనిధి ఆర్ఎం శివ ప్రసాద్, తహసిల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో సునీత, ఏపిఎం రమణాకర్, ఏ ఎం సతీష్,సీసీ సరస్వతి, ఉమా రెడ్డి, బండపల్లి సాగర్,పసుల అశోక్ యాదవ్, బూరెడ్డి మధుసూదన్ రెడ్డి బండపల్లి మహేష్, సాయి,మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు .

గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి



మునగాల



నూతనకల్

నవతెలంగాణ-మునగాల

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం మునగాల,జగన్నాథపురం గ్రామాల్లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు దేవరం వెంకటరెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజలపై భారాలు మోపిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వీరబోయిన వెంకన్న,.సింగిల్ విండో డైరెక్టర్ వెంపటి వీరబ్రహ్మం,ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు షేక్‌ఖాజాబీ, సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శులు దైద సైదులు,భూతం వెంకన్న.గడ్డం వెంకన్న,గడ్డం వినోద్, షేక్ ఖాదర్. పాల్గొన్నారు.

నూతనకల్ : పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు బుధవారం మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై కట్టెల పొయ్యి పై వంట చేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువైన గ్యాస్ ధర పెంచడం పేద ప్రజలకు భారంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీమండల నాయకులు బొజ్జ శ్రీనివాస్ కూసు సైదులు తొట్ల లింగయ్య బత్తుల జనార్ధన్ బత్తుల తిరుమలేశు శాఖా కార్యదర్శులు గజ్జల శ్రీనివాస్ రెడ్డి బొజ్జ విజయ్ నాయకులు బాణాల విజయ్ రెడ్డి జటంగి లింగయ్య బిక్కి రాములు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మఠంపల్లి: పెంచిన గ్యాస్ ధరలను ఉత్సాహించుకోవాలని



మఠంపల్లి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ లు అన్నారు.ఆ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.ఆర్ఐకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్‌మియా, పొడిచెట్టి రాము, వెంకటేశ్వర్లు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్:పట్టణ:లో సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ,జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, యల్లావుల రమేష్,ఇందిరాల వెంకటేశ్వర్లు, సోమగాని కృష్ణ, మామిడివెంకయ్య, జడ వెంకన్న, జక్కుల శ్రీను, యల్లావుల ఉమా, కుడితొట్టి స్వామి, గాంధీ, బత్తిని ప్రసాద్, కృష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోదాడటౌన్: కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండపై పెంచిన రూ.50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నడిగూడెం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించార్నుఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, ఎస్‌కె.లతీఫ్‌బాబు, బీరవెల్లి సుధాకర్‌రెడ్డి, రెంటాల శ్రీను, నోసిన కోటయ్య, ఖమ్మంపాటి వెంకన్న, టైలర్ కళ్యాణ్, దుర్గారావు, వెంకటేశ్వర్లు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో రాఘవ ప్లాజా పూలే విగ్రహం వద్ద గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు కొప్పోజు సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, చామల అశోక్ కుమార్, చివేముల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము రేగట్టి లింగయ్య, ఏ ఎల్ వై ఎఫ్ పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్, ఐతరాజు లింగయ్య, ఎండి పాషా, దేశ గాని హేమలత, శ్రీనివాస్ రెడ్డి, కారింగుల లింగయ్య, మడిపల్లి మనోజ్, వాడపల్లి వెంకన్న, రెడ్డి మల్ల శ్రీనివాస్, రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో రైతులకు అధిక ప్రాముఖ్యత

డీసీసీబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్యలి

నవతెలంగాణ - తుంగతుర్తి



...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో విద్యా, వైద్యంతో పాటు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు.మండల పరిధిలోని బండరామారం, మంచతండ,అన్నారం,వెలుగువల్లి,కొత్తగూడెం, గుడితండా గ్రామాల్లో ఐకెపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం వారు ప్రారంభించి మాట్లాడారు.ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో వేల కోట్ల రైతుల రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజాపాలనలో వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక నిబంధనలు రూపొందించడం జరిగిందని సాగు చేసే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ మోదేమ్ శ్రీలత, డైరెక్టర్ బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు,తహసిల్దార్ దయానంద్, ఏపిఎం కొమ్ము రాంబాబు, ఆర్ఐ రవీందర్ రెడ్డి, సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, సీసీ రామయ్య, సిఎఫ్ నర్సింగ్ రావు,,మద్ది కృష్ణమూర్తి,జై భీమ్ జై బాపు మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, కొండ రాజు, పెద్దబోయిన అజయ్, ప్రవీణ్ రెడ్డి,కుంచాల శ్రీనివాస్ రెడ్డి, మిట్టగడుపుల అనూక్,గుండగాని సుధాకర్, పోడేటి యాదగిరి,ఆయా గ్రామాల ఏవోలు, సంఘ బంధం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన రైస్‌మిల్లు డ్రైవర్ల వేతనాలు

నవతెలంగాణ హుజూర్‌నగర్



కొంతకాలంగా రైస్ డ్రైవర్లు, కార్మికులు తమ వేతనాలు పెంచాలని రైస్ మిల్లు యాజమాన్యంతో పలు దఫాలు చర్చలు జరిపారు. వారి చర్చలు ఫలించాయి.డ్రైవర్ల వేతనాలు పెరిగాయి.ప్రతి కార్మికుడికి ఉన్న వేతనంపై నెలకు రూ.2550 పెంచేందుకు మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ చర్చల్లో యాజమాన్యం అంగీకరించడం జరిగిందని టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి బుధవారం తెలిపారు.రైస్ మిల్లర్ అసోసియేషన్ భవన్లో జరిగిన కార్మిక సంఘాల ప్రతినిధుల మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధుల జాయింట్ చర్చల్లో అంగీకారం కుదిరిందన్నారు.పెరిగిన వేతనాలు అక్టోబర్ 01/11/2024 నుండి అమలు అవుతాయని మిగతా అలవెన్స్‌లు పెంచుటకు అంగీకరించారన్నారు. వేతన పెంపు కార్మికులలో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు.ఈ విజయం కార్మికుల ఐక్య పోరాట ఫలితమేనని వారికి అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కార్మిక హక్కుల పరిరక్షణకై మరెన్నో పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని అన్నారు. అలాగే మిల్లర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులకు, ప్రతినిధులకు, కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.ఈ చర్చల్లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ వెంపటి మధు, మిల్లర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు, ఓరుగంటి నాగేశ్వరావు, ఈగ కోటేశ్వరరావు, మట్టపల్లి వెంకటనారాయణ, రైస్ మిల్లర్ డ్రైవర్ల ప్రతినిధి నుండి శీతల రోషపతి,టీఎస్‌టీయూసీ రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి గుండెవేని వెంకన్నయాదవ్, కంకణాల రామయ్య శ్రీను, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు నేత నర్రా రాఘవరెడ్డి

నవతెలంగాణ-కోదాడటౌన్



ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు, మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవ రెడ్డి వర్ధంతి సందర్భంగా కోదాడలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వారి ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే సీపీఐ(ఎం) నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది నిరంతరం ప్రజా సమస్యల కొరకు పోరాడిన నాయకుడిగా పేదల ప్రక్షాన నిలబడిన మహోన్నతమైన వ్యక్తిగా వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ,ముత్యాలు,లింగయ్య, సతీష్, వెంకటేశ్వర్లు, సైదులు, శ్రీను, కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ హుజూర్ నగర్

పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా పవళింపు సేవ డోలో ఉత్సవం ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి ఆలయ కమిటీ అధ్యక్షులు పోలిశెట్టి వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి మహిళా భక్తులు గీతాలను ఆలపించి భక్తులను ఆకట్టుకున్నారు పూజా కార్యక్రమం అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఎస్ కర్ణాకర్ కుకడపు కోటేశ్వరరావు ఆలయ పూజారి కృష్ణమాచార్యులు మహిళా భక్తులు గుండ సుశీల నూనె సుమతి దాస సత్యవతి వీర్లపాటి కృష్ణవేణి పారేపల్లి సరస్వతి కే శ్రీదేవి మా శెట్టి ఇందిర అనంతలక్ష్మి వైవి రామారావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావు ఆదర్శాలు మరువలేనివి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



అసలైన మానవతావాది చంద్ర రాజేశ్వరరావు ఆయన ఆదర్శాలు మరువలేనివని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు 31 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు యల్లావుల రమేష్,ఇందిరాల వెంకటేశ్వర్లు, సోమ గాని కృష్ణ, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, జక్కుల శ్రీను, యల్లావుల ఉమా, కుడితొట్టి స్వామి, గాంధీ, బత్తిని ప్రసాద్, కృష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్రప్రభుత్వం

నవ తెలంగాణ-సూర్యాపేట



పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరుస్తుందని సూర్యాపేట వాణిజ్య భవన్ సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి బొమ్మిడి లక్ష్మినారాయణ తెలిపారు. పెంచిన గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ బుధవారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్ వద్ద ఖాళీ సిలిండర్లతో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 11 సంవత్సరముల క్రితం అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపి అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తుందని విమర్శించారు. పేద ప్రజల కోసం ఏర్పాటుచేసిన ఉజ్వల సిలిండర్ పై కూడా 50 రూపాయలు పెంచడం ఇంతకంటే దుర్మార్గమైనది మరొకటి లేదన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలు తగ్గించాలని లేనిపక్షంలో పార్టీ ఆందోళన నిర్వహించి ధరలు తగ్గేవరకు పోరాటం నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాణిజ్య భవన్ శాఖ సహాయ కార్యదర్శి గోగుల సురేష్, శ్రామిక మహిళా అధ్యక్షురాలు చిత్రం భద్రమ్మ, మహిళా నాయకురాలు గోగుల జ్యోతి, బంధు రుద్రమ్మ, ధనమ్మ వసంత, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

'ఆవులను వధిస్తున్నారు.. నిరోధించండి'

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణ పరిధిలో నిర్భయంగా పగటి పూటనే నడిరోడ్డు మీదనే ఆవులను వధిస్తున్నారని, కఠిన చర్యలు తీసుకొని నిరోధించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు మున్సిపల్, పోలీస్ ఉన్నతాధికారులకు బుధవారం విజ్ఞప్తి చేశారు.కోదాడ పట్టణంలో ఆవును కోసిన ఒక సంఘటనలో ఇరుగు పొరుగున నివాసం ఉన్న వ్యక్తులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ కమిషనర్ దిగువ అధికారులకు చెప్పి, అంతటితో తన బాధ్యత పూర్తైనట్లు వ్యవహరించారని ఆరోపించారు. పొరుగు వారు ఫిర్యాదు చేశారని తెలిసి ఆవుని కోసిన వారు ఫిర్యాదు చేసిన కుటుంబంలోని మహిళల మీద దాడి చేసి కొట్టారని, దాంతో వారు వెళ్ళి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ నేటి వరకు పోలీసులు స్పందించలేదని ఆరోపించారు.కోదాడలో గోవుల వధను నిషేధించాలని కోరారు.

రేపు కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు

- బార్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీలో ఉన్నది వీరే

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు రేపు జరగనున్నాయి.అధ్యక్షుడు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు 4 స్థానాలకు ఇద్దరు చొప్పున అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అధ్యక్ష స్థానానికి సిహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, నాళం రాజయ్య పోటీలో ఉండగా మిగతా వారందరూ ఈరోజు నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ నాలుగవ స్థానానికి ఎండి హుస్సేన్, ఎస్.నవీన్‌కుమార్ పోటీ పడుతున్నారు. ఇప్పటికే ఏడు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వైస్ ప్రెసిడెంట్‌గా ఉయ్యాల నరసయ్య, జనరల్ సెక్రటరీ రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ఎండి నయీమ్, లైబ్రరీ సెక్రెటరీ షేక్ కరీముల్లా, ట్రెజరర్ కోడూరి వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ బండారు రమేష్ బాబు లేడీ రిప్రజెంటివ్ ధనలక్ష్మి తో పాటు ఈసీ మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు, సహాయ అధికారులు మందా వెంకటేశ్వర్లు,మాధవరపు రామకృష్ణా ఒక ప్రకటనలో తెలిపారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం

- ట్రాఫిక్ పట్టణ ఎస్ఐ సాయిరాం

నవతెలంగాణ-సూర్యాపేట

మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. బుధవారం స్థానిక ఖమ్మం ఎక్స్ రోడ్డు వద్ద మైనర్లకు వాహనాలు ఇస్తే జరిగే ప్రమాదాలు బాధ్యులు అనే అంశంపై వాహనదారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.మైనర్ బాలికలు, బాలురలకు వాహనాలు ఇవ్వడం నేరమన్నారు.మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, ఏదైనా ప్రమాదాలు జరిగితే అందుకు వారే బాధ్యులవుతారని హెచ్చరించారు. రహదారి భద్రతలో భాగంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యమన్నారు. తల్లిదండ్రులు 18 ఏళ్లు నిండనీ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్య నేరమన్నారు. 18 ఏళ్లు నిండి, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలనీ తెలిపారు. పిల్లల పట్ల ఇష్టాలు ఉంటే వారికి వాహనాలు ఇవ్వకుండా చదువులో మెరుగ్గా రాణించే విధంగా మోటివేషన్ చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే మైనర్ల డ్రైవింగ్ పై దృష్టి సారించామని అన్నారు. భవిష్యత్తులో మరింత కఠినతరం చేస్తామనీ చెప్పారు. తల్లిదండ్రులు గమనించి పోలీసు వారికి సహకరించి మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు ఇవ్వద్దని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహన చోదుకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఏఎంసీ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ అన్నారు. అర్వపల్లి మండలంలోని జాజిరెడ్డిగూడెం, కాసర్లపహాడ్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యాన్ని తూర్పారాబట్టి, ఎండబెట్టి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి, ఏఓ గణేష్, ఏపీఎం మల్లేష్, సీసీ నగేష్, ఏఈఓ సత్యం, ఏఎంసీ డైరెక్టర్లు సైదులు, జలెంధర్, నాయకులు సోమయ్య, వెంకటేశ్వర్లు, మహారాజు, లింగరాజు, రాజేష్, రాంమల్లు,సత్యం, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వెంకటరమణ, కరుణశ్రీ, నూర్జహాన్,పద్మ,సురాంభ,అజీమా,మౌనిక,భవాని,స్వాతి, విజయ,సరిత తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండా వద్ద సుందరీకరణలకు 433గజాల స్థలం అందజేత

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణంలోని వాయల సింగారం రోడ్డు(ఐవీఓ రోడ్డు)లో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ జెండా నిర్మాణానికి దాత కత్తి భగత్ 101 అడుగుల స్థలాన్ని ఎనిమిది నెలల కింద నిర్మాణ సమయంలో అందజేశారు. కాగా బుధవారం జాతీయ జెండా చుట్టూ సుందరీకరణకు అవసరమయ్యే మరో 433 గజాల స్థలాన్ని కూడా ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ (ఐవీఓ) బాధ్యులకు అందజేసి తనలో ఉన్న దేశభక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా దాత భగత్‌ను ఐవీవో బాధ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుండా మధుసూదన్‌రావు, పాట్రన్ డాక్టర్ జగని ప్రసాద్, కోశాధికారి వెంకన్న, యూత్ వింగ్ ప్రెసిడెంట్ సేకు శ్రీనివాసరావు, పీఆర్ఓ సేకు రమేష్, సెక్రెటరీ సెంట్రల్ గోవిందు, నవీన్, కోఆర్డినేటర్ బెలిదె భరత్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

తల్లిపిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం కృషి

నవ తెలంగాణ-సూర్యాపేట



తల్లి, పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం తమ హాస్పిటల్ నందు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని శ్రీ సాయిగణేష్ హాస్పిటల్ నిర్వాహకులు రవి, రాము, సందీప్ చౌదరిలు అన్నారు. బుధవారం స్థానిక విద్యానగర్ లోని త్రివేణి కాలేజ్ పక్కన ఏర్పాటు చేసిన శ్రీ సాయిగణేష్ హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. తమ హాస్పిటల్ నందు వెంటిలేషన్ సౌకర్యం లభిస్తుందని, అత్యాధునిక సేవలు సాధారణ ధరకు లభిస్తాయని చెప్పారు. అప్పుడే పుట్టిన శిశువుకు సంబంధించిన అన్నిరకాల వైద్య సేవలు, స్త్రీల కు సంబంధించిన ఆరోగ్య సమస్యలకు తమ ఆసుపత్రి నందు చికిత్స లభిస్తుందని పేర్కొన్నారు. తమ హాస్పిటల్ నందు ఆదివారం నాడు న్యూరో ఫిజిషియన్, మంగళవారం నాడు గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ అందుబాటులో వుంటారని తెలిపారు. తల్లి పిల్లలకు సంబంధించిన వ్యాధుల చికిత్స కోసం హైదరాబాదు, ఖమ్మం వంటి దూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా తమ హాస్పిటల్ నందు వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్ లు డాక్టర్ భరత్ కుమార్, డాక్టర్ చంద్రలోక్, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శ్రీలత చౌదరి , పిఆర్ వోలు విజయ్, రమేష్, వెంకటేశ్వర్లు, రంజిత్ , యామా ప్రభాకర్, ముషం హరి తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ పక్షం ద్వారా అన్ని రకాల సేవలు అందించాలి

నవ తెలంగాణ-సూర్యాపేట



మహిళల్లో రక్తహీనత, బరువు తక్కువ ఉండడం, పిల్లల్లో చురుకుదనం, ఎదుగుదల లోపం శాతాన్ని తగ్గించడానికి పోషణ్ పక్షం కార్యక్రమం ద్వారా అన్ని రకాల సేవలు అందించాలని సిడిపిఓ సుబ్బలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక 22వ వార్డులోని అటుకుల బజారు లో ఉన్న అంగన్వాడి స్కూల్లో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పోషణ లోపం, రక్తహీనత, తక్కువ బరువుతో పుట్టే శిశువుల సంఖ్యను తగ్గించడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని పేర్కొన్నారు. పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాలని కోరారు.ప్రతి నెల క్రమం తప్పకుండా తక్కువ బరువు ఉన్న వారి పట్ల శ్రద్ధ కనబరచాలని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు వంద శాతం ఇవ్వాలని, తల్లులు తమ పిల్లలకు తల్లి పాలు అందించే విధంగా వారికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఐఎల్ఏ శిక్షణ తీసుకున్న అంగన్‌వాడీ టీచర్లు ప్రతీ ఇంటికి వెళ్లి తల్లీ బిడ్డల ఆరోగ్యం పరీక్షించడం, ఆహార అలవాట్లపై అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ రూప, జమ్మిగడ్డ సెక్టార్ అంగన్వాడీల సూపర్వైజర్ నగీతా, డీసీ కృష్ణయ్య అంగన్వాడి టీచర్ గుండగోని సుజాత, సునీత, ఏఎన్ఎం అవంతి, ఆశ వర్కర్ సైదమ్మ అంగన్వాడీ ఆయా దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి

నవ తెలంగాణ -నూతనకల్



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు బుధవార మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో ఐకెపి పిఎసిఎస్ లో ఏర్పాటు చేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు విధించిన నియమ నియమాలను పాటిస్తూ ప్రభుత్వం నిర్ణయించిన శ్రేమశాతం వరకు ధాన్యాన్ని ఆరబెట్టి ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయ సుధ ,ఎంపీడీవో సునీత ఏపియం రమణకార్ సీసీ ముత్తయ్య ఏఈవో జానయ్య పంచాయతి కార్యదర్శి శర్మ, ఐకెపి సిబ్బంది బద్దం ఉదయ్ కిరణ్ బండపల్లి గీత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి, నాయకులు పసుల అశోక్ యాదవ్ తోణుకునూరు సైదులు గౌడ్ బంటు బద్రి బండపల్లి సాగర్, వీఏవోలు అనిల్ భాగ్యలక్ష్మి సునీత సుమలత తదితరులు పాల్గొన్నారు.

విక్రమ్ రెడ్డి కుటుంబానికి జర్నలిస్టుల పరామర్శ

నవతెలంగాణ-తుంగతుర్తి



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వెంపటి మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దాయం విక్రం రెడ్డి కుటుంబాన్ని బుధవారం తుంగతుర్తి జర్నలిస్టులు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పూసపల్లి యాదగిరి,ఎండి నజీర్,శేరి సూర్య ప్రకాష్,బింగి వెంకటేశ్వర్లు,గోపగాని లింగమూర్తి,ఓరుగంటి శ్రీనివాస్, కొండగడుపుల ఎల్లయ్య అండెం సైదులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | ఏప్రిల్ 10, 2025 | www.navatelangana.com

సన్నబియ్యంతో పేదింట్లో సంతోషం

- ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్



తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుల లబ్దిదారుల కోసం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని గొప్ప పథకం అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు బీబీనగర్ మండలంలోని రావిపహాడ్ తండాలో తెల్ల రేషన్ కార్డు లబ్దిదారుడు బానోత్ శంకర్ నాయక్ స్వగృహంలో సన్న బియ్యం అన్నాన్ని తిని సంతోషం వ్యక్తపరిచారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవాడు శ్రీమంతుడు తినే బియ్యాన్ని తినాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన సీఎం, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, కాంగ్రెస్‌జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్‌గౌడ్, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, నాయకులు వీరునాయక్, రాములునాయక్, గోపినాయక్ పాల్గొన్నారు.

కుండే సంపత్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీఆర్ఎస్ ఆలేరు పట్టణ సెక్రెటరీ జనరల్ కుండేసంపత్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బుధవారం పార్టీ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మంగ నర్సింహులు, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, కుళ్ళ సిద్దులు, కుళ్ళ వెంకటేష్, సంగి నాగరాజు, దొంతుల ఎల్లేష్, ఇక్కిరి శ్రీనివాస్, కుండే సిద్దులు, రాయపురం శేఖర్ పాల్గొన్నారు.



నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి

- మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి

దేశంలో ఉద్యోగ, కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని దుంపల మల్లారెడ్డి భవనంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన జిల్లా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు, కల్లూరి మల్లేశం లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కనీస వేతనాలు చట్టం, ఉద్యోగ భద్రత చట్టం, 8 గంటల పని విధానం ,సంఘం పెట్టుకునే హక్కు ,సంఘటితంగా పోరాడే హక్కు సమ్మే హక్కు తదితర అనేక చట్టాలన్నీ లేబర్ కోడ్లతో ఆవిరి అయిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడాపెట్టుబడుదారులకు ,యజమానులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్ లు వెనక్కి తీసుకునేదాకా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని



పిలుపునిచ్చారు. సంపన్న వర్గాల ఆస్తులు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. ఈ విషయం ఫోర్బ్స్, హురున్ సంస్థల ప్రకటించిన ప్రపంచ ధనవంతుల జాబితాను చూస్తే అర్థమవుతుందని తెలిపారు. దేశ సంపదనంతా బడా బాబులకు, బడా పారిశ్రామికవేత్తలకు అప్పచెప్పేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ లకు రూ. 16 లక్షల 35 వేల కోట్లు ఎన్ పి ఏ పేరుతో మాఫీ చేశారని గుర్తుచేశారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయని, ప్రజల ఆదాయాలు పెరగడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఆకలితో అలమటించే జనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 11 జాతీయ కార్మిక సంఘాలు మే 20న జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు.ప్రైవేటీకరణ విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కుల, మత, విభజన రాజకీయాలు ఊపందుకున్నాయని దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయని విమర్శించారు. దేశ ఐక్యత కోసం, సమగ్రత కోసం కార్మిక వర్గం కులం మతం ప్రాంతాలను పక్కకు పెట్టి ఐక్యంగా ముందుకు రావాలని , మే 20 న జరిగే దేశవ్యాపితంగా కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈవర్క్‌షాప్‌లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా , గొరిగే సోములు ,జిల్లా సహాయకార్యదర్శులు మాయ కృష్ణ , సుబ్బురు సత్యనారాయణ , సిలివేరు రమాకుమారి, గడ్డం ఈశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం , పోతరాజు జహంగీర్ , పైళ్ల గణపతిరెడ్డి , పొట్ట యాదమ్మ , మంచాల మధు , దేవేందర్ రెడ్డి , జిల్లా నాయకులు చెక్క రమేష్ , తూటి వెంకటేశం , సంగి రాజు , కృష్ణ , వెంకటేష్ , మల్లేష్, శ్రీను పాల్గొన్నారు.

పేదల ఇండ్ల స్థలంపై పోలీసులు దౌర్జన్యం

- హద్దురాళ్లను తొలగించడం అమానుషం
- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం





యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో పేదల ఇండ్ల స్థలాలపై బుధవారం అధికార పార్టీ నాయకులు,పోలీసులు,రెవెన్యూ అధికారులు విరుచుకు పడ్డారు. లబ్దిదారులు నాటుకున్న కడీలను దౌర్జన్యంగా తొలగించారు.రెవెన్యూ అధికారుల తప్పిదం వల్ల 20 ఏండ్లుగా పట్టాదారు కబ్జాలో ఉన్న ఇండ్ల స్థలాల భూమికి అనేక పోరాటాల ఫలితం వల్ల ఇటీవల పట్టాదారు కబ్జా నుంచి విముక్తి లభించింది.లబ్దిదారులు తమ ఇంటి స్థలంకు అద్దురాలను (కడీలు) నాటుకున్నారు.నిరుపేద లబ్దిదారులు నాటుకున్న కడీలను ఇంతలోనే అధికార పార్టీ నాయకుల అండతో పోలీసులు,రెవెన్యూ అధికారులు దౌర్జన్యంగా తొలగించారు. ఈ చర్యను స్థానిక సీపీఐ(ఎం) నాయకులు ఖండించారు. 1999లో ఇందిరమ్మ ఫేస్ 3 పథకం కింద పేదలకు ఇండ్లస్థలాలు ఇచ్చేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టపాక గ్రామానికి చెందిన సర్వే నెం.284 లో దేప స్వరాజ్యం(రాజ్యం)వద్ద 3.07 ఎకరాల భూమిని రూ.92, 250లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది.2006లో ఒక్కొక్కరికి 3 సెంట్లు చొప్పున లే అవుట్ చేసి 60 మంది పేదలకు పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.రెవెన్యూ అధికారులు పట్టాదారు పేరు తొలగించకపోవడంతో పట్టాదారు ఆ భూమిని తిరిగి కబ్జా చేశారు. దీంతో లబ్దిదారుల చేతుల్లో ఖాళీ సర్టిఫికెట్లు మాత్రమే ఉన్నాయి. నాటినుండి నేటి వరకు పోరాడుతూ వస్తున్న లబ్దిదారులకు ఇటీవల పోరాట కలిగింది.ఆ భూమిని సర్వే చేసిన అధికారులు పట్టాదారు పేరు తొలగించారు. దీంతో లబ్ది దారులు తమ ఇంటి స్థలం చుట్టూ కడియలను నాటు కుంటుండగా బుధవారం పోలీసులు అధికార నాయకుల అండతో ధ్వంసం చేశారు. హద్దురాలను తొలగించడం అమానుషం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు) పేదలు తమ ఇంటి స్థలాలకు హద్దురాల నాటుకుంటుండగా అధికార పార్టీ నాయకుల అండతో పోలీసులు,రెవెన్యూ అధికారులు బలవంతంగా దౌర్జన్యం చేస్తూ తొలగించడం అవమానుషం.2006లో ఇండ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన భూమిని పట్టాదారు పేరు తొలగించకపోవడం అధికారుల తప్పిదం ఇంతకాలం కబ్జాలో ఉన్న పట్టాదారు లబ్దిదారులను ప్లాట్లల్లోకి రానివ్వలేదు.పోరాడి సాధించుకున్న ఇండ్ల స్థలంలో నాటుకుంటే అధికార పార్టీ నాయకులు, అధికారులు, పోలీసులు ధ్వంసం చేస్తున్నారు.సీపీఐ(ఎం) పేదలకు అండగా ఉంటుంది.నేడు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తాం.

వయోవృద్ధుల సంక్షేమభవనం ప్రారంభం

నవతెలంగాణ-బీబీనగర్



బీబీనగర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తెలంగాణ వయ వృద్ధుల సంక్షేమ సంఘం ఆశ్రమ భవనమును తెలంగాణ రాష్ట్ర శాసన మండల చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. సందర్భంగా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల పిల్లలు గౌరవప్రదంగా ఉండాలని వృద్ధ వయసులో తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలన్నారు.ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమ కొరకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోలి ప్రణీత పింగళిరెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, బీబీనగర్ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్‌రెడ్డి, పంజాల వెంకటేష్‌గౌడ్, వయోవృద్ధుల అధ్యక్షులు నరసింహారావు, జిల్లా అధ్యక్షులు బాలయ్య యాదవ్, బీబీనగర్ మండల అధ్యక్షులు కాసుల సత్యనారాయణగౌడ్,ప్రధాన కార్యదర్శి బొర్ర లింగారెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రం మనోహర్, సన్నిబోయిన ప్రసాద్, సహాయ కార్యదర్శిలు యాస లింగారెడ్డి, ఎర్రోళ్ల కృష్ణతో పాటు కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత


నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలంలోని ధర్మారం గ్రామంలో ఇటీవలే అనారోగ్య సమస్యతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుడు దౌపాటి మహేష్ కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకు వచ్చి స్నేహం అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు. అడ్డగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2009-10, పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి రూ.30 వేల రూపాయలను నగదును సేకరించి అందుబాటులో ఉన్న స్నేహితులు బుధవారం మృతుడి తల్లికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి మల్లేష్, పయ్యావుల రమేష్, గూడెపు నరేష్, తాడోజు లక్ష్మణా చారి,కత్తుల నరేష్,చుక్క లోకేష్,తోట నగేష్, బాలెంల శంకర్, కప్పల మహేష్ పలువురు ఉన్నారు.

ఎన్ఎస్‌యూఐ జెండావిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

విద్యార్థుల సమస్యల పట్ల పనిచేస్తూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎన్ఎస్‌యూఐ అవతరించిందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తెలిపారు బుధవారం జిల్లా కేంద్రంలో ఎన్ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్‌యూఐ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. విద్యారంగంలో సమాన హక్కులు, న్యాయం కోసం పోరాటం చేస్తూ ముందుకెళ్తున్న ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలకు, నాయకులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎండి. అవేస్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మెన్ కనకుంట్ల రేఖ బాబురావు, మున్సిపల్ మాజీ చైర్మెన్లు బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, టీపీసీసీ డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి, అసెంబ్లీ అధ్యక్షులు బొల్లెపల్లి వినయ్, జిల్లా కార్యదర్శి ఎండి. మసూద్, ఎండి.అసద్, భువనగిరి మండల అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, కొండోజు రోహిత్, ఎండి. అబెద్, పోతరాజు శివ సాయి, నల్లమాస రాకేష్, చిదరకంటి నవీన్, ఊగ్గి ప్రసాద్, మాజీ సీనియర్ నాయకులు దొనకొండ రాములు, బీసుకుంట్ల సత్యనారాయణ, పిట్టల బాలరాజు, తాడూరి నరసింహ పాల్గొన్నారు.



భువనగిరిలో...

విద్యార్థులకు అండగా ఉంటూ విద్యార్థుల సమస్యల పైన నిరంతరం వారి సమస్యలను పరిష్కరించడానికి ఎన్ఎస్‌యు ఐ కృషి చేస్తుందని ఎన్ ఎస్ యు ఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎడమ పవన్ తెలిపారు. ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ కార్యవర్గ సభ్యులు ఎడమ పవన్ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శరత్, నోముల కమల్, మల్లికార్జున్, రాకేష్, పవన్, క్రాంతి, శివ, మనోజ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బుధవారం ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి భీమనపల్లి శివ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యుఐ 54వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ముందు ఆ సంఘం జెండావిష్కరించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు బోయ రామచంద్రం, నాయకులు రాచకొండ భార్గవ్, పోతగాని శివ, ఎర్ర శ్రీధర్, బోయ శివ, ప్రకాశ్, నిరంజన్, సంపత్, తూర్పింటి వంశీ, అరవింద్, రాజు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నిరుపేద మైనార్టీ కుటుంబానికి చెందిన ఎస్‌కె రంజాన్ కుటుంబానికి సీపీఐ(ఎం) పుట్టపాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.10 వేల విలువైన బియ్యం,నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ దొంతగాని పెద్దులు మాట్లాడుతూ సీపీఐ(ఎం) ప్రజా పోరాటాలతో పాటు ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదు కోవడంలో ముందుంటు ందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కార్యదర్శి పిట్ట రాములు, పుట్టపాక సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు,మాజీ ఉపసర్పంచ్ వర్కాల చంద్రశేఖర్,గాజుల అంజయ్య,కొంగర మారయ్య,కేసిరెడ్డి యాదవ రెడ్డి,పిట్ట గాలయ్య,రావిరాల మల్లేష్,బోయిన్ మల్లేష్, కేసిరెడ్డి జయమ్మ, సుక్క స్వామి, జోకు మహేష్,నడికుడి నరసింహ,దొంతగాని అమరేందర్,చెరుకు వెంకటేశం,ఐతరాజు లింగస్వామి పాల్గొన్నారు.



ఏఐటీయూసీ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మోటకొండూరు

మండలకేంద్రంలో ఈ నెల 15న తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘంగా యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభను జయప్రదం చేయాలని బుధవారం అంబేద్కర్ చౌరస్తాలోని రెడ్డిగట్టు శేషయ్యనగర్‌లో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొల్లూరి మల్లేష్ , బీరకాయల మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణరంగం చాలా కీలకమైందని నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని పోరాటాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో బొట్ల జహంగీర్, వంగపల్లి నరసింహ ,వంగపల్లి అశోక్, ఎండి పెద్దఖాజా, బీరకాయల రాములు, జివిలిక పల్లి గణేష్ ,దామెర మురళి గజరాజు వెంకటేష్ బీరకాయల మధు, తదితరులు పాల్గొన్నారు.

రాఘవరెడ్డి ఆశయాలను సాధిస్తాం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు,మాజీ శాసనసభ పక్ష నేత రాఘవరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకు పోతామని ఆ పార్టీ సీనియర్ నాయకులు దొంత గోని పెద్దులు అన్నారు. బుధవారం మండలంలోని పుట్టపాక గ్రామంలో రాఘవ రెడ్డి తొమ్మిదవ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపాక మాజీ ఎంపీటీసీ మర్రి వసంత, గ్రామ శాఖ కార్యదర్శి పిట్ట రాములు, సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు, కేసు రెడ్డి యాదవ రెడ్డి,బోయిన్ మల్లేష్,మర్రి మల్లారెడ్డి,కొత్త శ్రీకాంత్,జోక్ మహేష్, కొంగరి మారయ్య,సుక్క స్వామి,దొంతగాని శంకరయ్య,గాజుల అంజయ్య,పిట్ట గాలయ్య పాల్గొన్నారు.



ఆదర్శజీవి చంద్ర రాజేశ్వరరావు ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలి

నవతెలంగాణ-భువనగిరి

ఆదర్శ జీవి చంద్ర రాజేశ్వరరావు ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు తెలిపారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ పాతఊర్ల కార్యాలయం ఆవరణలో భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ప్రజల నాయకులు ఆదర్శ జీవి చంద్ర రాజేశ్వరరావు 31 వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుకు నడిపించాలని 1944 భువనగిరిలో జరిగిన మొదటి ఆంధ్రామహాసభలో పాల్గొన్నారు నిజాం వ్యతిరేక ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారన్నారు. తెలంగాణలోని పలు ప్రాంతాలలో పర్యటనలు చేసి దళాలను చైతన్యపరిచినాలని వారి జీవితంలో పార్టీ నిర్మాణానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్,కొల్లూరి రాజయ్య, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ప్రజాసంఘాల నాయకులు దాసరి లక్ష్మయ్య, ఉప్పుల కొమురయ్య, ఎలగందుల అంజయ్య, జక్కదయాకర్ రెడ్డి, తెడ్డు అంజనేయులు నరిగె యాదయ్య బోదాసు స్వామి పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబాఫూలే జయంతి ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 11న భువనగిరి జిల్లాకేంద్రంలో జరిగే మహనీయులు మహాత్మాజ్యోతిబాఫూలే 198వ జయంతి వేడుకల పనులను జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, మహాత్మా జ్యోతిబాఫూలే జయంతి వేడుకల కమిటీ, బీసీ సంఘాల నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని జగదేవ్‌పూర్ చౌరస్తాలో గల మహాత్మా జ్యోతిబాఫూలే విగ్రహానికి రంగుల పనులను, స్టేజి ఏర్పాట్లను పరిశీలించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది జరగకుండా చూడాలని కోరారు. ఎండాకాలం కావడంతో టెంట్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, కూలర్లు ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటేష్, మహాత్మా జ్యోతిభాఫూలే జయంతి వేడుకల కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్, కాత్త బాలరాజు, కొత్త నర్సింహాస్వామి, సిరికొండ శివకుమార్, చిన్నగారి కృష్ణ, జూకంటి ప్రవీణ్‌కుమార్, చొల్లేటి గోవర్ధన్‌చారి పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ప్రారంభోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఇటీకాల దేవేందర్‌చారి ఆధ్వర్యంలో స్వర్ణకార వీధిలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం పట్టణ ఇన్‌స్పెక్టర్ సురేష్ కుమార్ పారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ కుమార స్వామి పట్టణ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి శ్రీనివాస్‌చారి, కోశాధికారి మునుగంటి సాయి, ఆలిండియా సీసీ సభ్యులు కీసరీ శ్రీకాంత్‌చారి, గౌరవ అధ్యక్షులు దాసోజు విశ్వరూపాచారి, లక్ష్మీనారాయణ, ఎర్రోజు రవి, జిల్లా విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి వెల్దుర్తి వేణు, జిల్లా కోశాధికారి గిరిధరచారి, పట్టణ సభ్యులు పానుగంటి నరసింహాచారి, బారాది రమేష్, కుచ్చులకంటి శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.



రైతు సంక్షేమం పట్టని అధికారులు

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని కదిరేణిగూడెం రెవెన్యూ చాడ శివారులో భూ వివాదం అధికారులకు భూ యజమానులకు వివాదం కొనసాగుతున్నది. జెట్ట చంద్రశేఖర్, జెట్ట మహేశ్వర్ పట్టా భూమి కాస్తా కబ్జా లో ఉండి నాల కన్వర్షన్ కొరకు తహసీల్దార్‌కు దరఖాస్తు పెట్టుకున్నారు. నాలా పై గిర్దావర్ వచ్చి రిపోర్ట్ ఇచ్చిన పంచనామా రిపోర్ట్ ఉన్నప్పటికీ తమ నాలా రిజిస్ట్రేషన్ నిలిపివేశారని ఎందుకు నిలిపివేశారో ఇట్టి సమస్య పై వివరణను రాతపూర్వకంగా అధికారులు ఇవ్వకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న సదరు భూ యజమాని నెల రోజులుగా తమను అధికారులు వేధిస్తున్నారని ఆరోపిస్తూ మీడియా ముందు తమ గోడును వెళ్లబోసుకున్నారు.

పెంచిన గ్యాస్‌ధరను తగ్గించాలని నిరసన

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో గ్యాస్ సిలిండర్‌తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరను పెంచడాన్ని నిరసిస్తూ ఆపార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశామన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకులు ధరలు ఒకవైపు ఆకాశాన్ని అంటే సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితుల్లో సామాన్య ప్రజలు ఉన్నారన్నారు. వారి మీద బారాలు మోపెందుకే తిరిగి మళ్లీ వంట గ్యాస్ ధరను పెంచారని ఆవేదం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి ,పొన్నమోని కృష్ణ,నాయకులు గూడూరుకృష్ణారెడ్డి,అనసూయ, అలీ, సాయి,రామచంద్రం, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



11న మహాత్మా జ్యోతిబాఫూలే జయంతి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

మహత్మ జ్యోతిబాఫూలే 199వ జయంతి ఉత్సవములు ఈ నెల11 న రోజున ఉదయం 09:30 గంటలకు జగదేవ్ పూర్ చౌరస్తా, పోలీస్ స్టేషన్ దగ్గర భువనగిరి టౌన్ వద్ద నిర్వహించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ జిల్లాలో ఉన్న బీసీ, ఎంబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, అందరూ అధికారులు అనధికారులు హాజరు కావాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం ,మండలంలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు ఆలేరు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బుధవారం ఆయన నివాసం వద్ద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కొరకు పని చేస్తుందన్నారు.దశలవారీగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, కే వెంకటేశ్వరరాజు, ఎజాజు, దూసరి మురళి, వస్పరి రవి, మల్లెల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



అన్న ప్రసాద వితరణకు రూ.25 వేల విరాళం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి రోజు కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ కేంద్రానికి మండలంలోని టేకులసోమారం కు చెందిన రేఖల అంజయ్యగౌడ్ బుధవారం పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రూ.25 వేల విరాళం అందజేసినట్లు ఆ ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్‌బాబు తెలిపారు.

13న గొర్రెలకాపరుల సంక్షేమసంఘం 4వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఈ నెల 13 న లక్కీ ఫంక్షన్‌హాల్ లో జరిగే గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరియాదవ్ కోరారు. బుధవారం గుట్టలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఏప్రిల్ 13న బీపీ మండల్ యాదవ్ వర్ధంతి, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించడం జరుతుందని,దీనికి అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ప్రజాప్రతినిధులు, హాజరై గొల్ల కురుమల గొర్రెల కాపరుల ప్రస్తుత స్థితిగతులుసహకార సంఘాల నిర్వహణ సంక్షేమం పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతెన్నులపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు 13న ఉదయం 10గంటలకు జెండావిష్కరణ అనంతరం వక్తల అతిధుల సందేశాలు వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సుక్కల సత్యం యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ యువత గౌరవ అధ్యక్షులు ముక్కెర్ల సతీష్ యాదవ్,యాదగిరి గుట్ట మండలం అధ్యక్షులు పసుల బాలయ్య యాదవ్,సోము రమేష్ కురుమ గొట్టెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం బీబీ నగర్ మండల అధ్యక్షులు, ఆకుల శ్రీనివాస్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ ఆలేరు డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



రామానంద తీర్థ గ్రామీణసంస్థలో ఉచిత శిక్షణా కోర్సులు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామ స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ పంచాయితీ రాజు గ్రామీణ అభివృద్ధి శాఖ తెలంగాణ ప్రభుత్వం వారి స్వామి రామనంద తీర్థ గ్రామీణ సంస్థలో గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కోర్సులలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు సంస్థ చైర్మన్ కిషోర్ రెడ్డి తెలిపారు . మొబైల్ ఫోన్ రిపేరింగ్ 45 రోజులు పదవ తరగతి పాస్ సీసీటీవీ ఇన్స్టాలేషన్ నెల పదవ తరగతి పాస్ ఉండాలన్నారు.హౌస్ వైరింగ్ నెల పదవ తరగతి పాస్ కీల్డ్ బ్యాగ్ మేకింగ్ నెల 8వ తరగతి పాస్ జర్డోజ్ అడ్వాన్స్. రెండు నెలలు 8వ తరగతి పాస్. ఉన్న వారికి ప్రాధాన్యత కల్పించబడును గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు మంచి అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండి గ్రామీణ అభ్యర్థులై ఉండాలి..అర్హత కలిగిన వారు స్టడీ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్ ఆధార్ కార్డు, రేషన్ కార్డు పాస్ ఫోటో హాస్టల్ భోజన వసతి కలదు ఫీజు రూపాయలు 3900 నెలకు మార్చి 15 2025 మంగళవారం ఉదయం 10 గంటలకు.సంస్థలో హాజరు కావాలన్నారు. మిగతా వివరాలకు 913390811,9133908000 913390822 సంప్రదించాలన్నారు.

నీటిఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కె. అంజిరెడ్డి, మండల అభివృద్ధి అధికారి సత్యాంజనేయ ప్రసాద్ చెప్పారు.ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో బుధవారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుప్రియతో కలిసి మంచినీటి పంపిణీలో జరుగుతున్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రామంలో పర్యటించారు.నీటి పంపుల ద్వారా మంచినీటి ఎద్దడిని నివారిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీలత పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | ఏప్రిల్ 10, 2025 | www.navatelangana.com

రంగసాయి రెడ్డి చిరస్మరణీయులు



నవతెలంగాణ - నిడమనూరు

రంగశాయి రెడ్డి ఎప్పటికీ చిరస్మరణీయులని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ నాయకులు యడవల్లి వల్లభ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తుమ్మడం గ్రామంలో యడవల్లి రంగసాయిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవికాలం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రాంతాల్లో గత 30 ఏళ్లుగా సామాన్య ప్రజలకు అండగా నిలుస్తూ అనేకమందికి సాయం అందించిన నేత రంగ సాయి రెడ్డి అని కొనియాడారు. రంగశాయి రెడ్డి ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగుల శీను, కందుకూరి బాబు, బుర్రి వెంకన్న, పోతుగంటి వెంకటేశ్వర్లు,బొల్లంపల్లి కోటేష్, కందుకూరి విగ్నేష్, మంద రవి, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ బాలం నరసింహ

నవతెలంగాణ-మర్రిగూడ



రైతు సేవా సహకార సంఘం (ఎఫ్ఎస్‌సిఎస్) శివన్నగూడ ఆధ్వర్యంలో నేడు మండలంలోని కుదాభక్షపల్లి గ్రామంలో దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్టు ఆ సంఘం చైర్మెన్ బాలం నరసింహ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ అధికారులు, సంఘం వైస్ చైర్మన్,పాలకవర్గ సభ్యులు హాజరుకానున్నట్టు తెలిపారు.

నేటి నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్

రెండేసి రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట

పైలట్ ప్రాజెక్టుగా చౌటుప్పల్, భువనగిరి

నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే పని లేకుండా 10- 15 నిమిషాల వ్యవధిలోనే రిజిస్ట్రేషన్ పూర్తయ్యే విధంగా చట్టాన్ని తీసుకొచ్చి నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అమలు జరగనుంది.

పైలట్ ప్రాజెక్టుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని భువనగిరి, చౌటుప్పల్ పట్టణాల్లో నేటి నుంచి స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. 2020 సంవత్సరంలో ప్రారంభమై రెండు నెలల వ్యవధి కాలంలోనే సాంకేతిక లోపాలతో నిలిపివేసిన స్లాట్ బుకింగ్ నూతన విధానం అందుబాటులోకి తెస్తున్నట్లు రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. స్లాట్ బుకింగ్ ప్రక్రియ ద్వారా అధిక రద్దీ ఉండే ప్రాంతాల్లో పని భారం తగ్గడానికి ఆస్కారం అవుతుంది.



రెండేసి రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట..

ఇంటి దస్తావేజులు డబుల్ రిజిస్ట్రేషన్ అయినది అనే మాటను నిత్యం ఎక్కడో ఒక చోట వింటున్నాం. దీనికి అడ్డుకట్ట వేసి రెండేసి రిజిస్ట్రేషన్లకు స్వస్తి పలికే విధంగా ఈ చట్టంలోని సెక్షన్ 22 కి సవరణ చేసి సెక్షన్ 22 బి ని తీసుకొస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

పైలట్ ప్రాజెక్టుగా చౌటుప్పల్,, భువనగిరి.

తెలంగాణ రాష్ట్రంలో 22 సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రయోగాత్మకంగా నేటి నుంచి ప్రారంభం కానున్న స్లాట్ బుకింగ్ ప్రక్రియ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని భువనగిరి చౌటుప్పల్ పట్టణంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసే విధంగా సర్వం సిద్ధం చేశారు.

దస్తావేజుల రూపకల్పనకు మ్యాడ్యూల్

రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా దస్తావేజులను తయారు చేసుకోవడానికి వెబ్సైట్లో ఒక మ్యాడ్యూల్ రూపకల్పన చేసి పెట్టినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతానికి సెల్ డీడ్ దస్తావేజులను అందుబాటులోకి వస్తాయని పేర్కొంటున్నారు

రిజిస్ట్రేషన్ వేగానికి నెలాఖరులోగా చర్యలు..

రిజిస్ట్రేషన్ సమయంలో ఆలస్యం కాకుండా ఉండేందుకు కాను ఈ నెలాఖరులోగా ఆధార్ ఈ సంతకం ప్రవేశపెట్టి రిజిస్ట్రేషన్ వేగవంతం కావడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

కిడ్నాప్ , హత్యకేసులో నిందితుల అరెస్టు

నవతెలంగాణ- నాగార్జునసాగర్



వారం రోజుల క్రితం నాగార్జునసాగర్ లో కిడ్నాప్ చేసి అనంతరం హత్య చేసిన కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం నాగార్జునసాగర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈనెల 2వతేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్ల మండలం పశు వేముల గ్రామానికి చెందిన పండ్ల నిర్మల తన భర్త అయినా హరిచంద్రను కొందరు కిడ్నాప్ చేసినట్లుగా నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.. ఈ కేసులో మిర్యాలగూడ డీఎస్పీ పర్యవేక్షణలో సాగర్ సిఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో సాగర్ ఎస్ ఐ సంపత్ మూడు బృందాలుగా ఏర్పడి సీసీటీవీ ల ద్వారా నిందితులను గుర్తించి ఈ కేసులో ఏ వన్ అయినా బెజవాడ కోటమ్మను ఎత్తిపోతల ఏడవ మైలు వద్ద అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో కోటమ్మకు వరసకు కొడుకు అయిన బెజవాడ బ్రహ్మంకు మృతుడు కూతురుతో పది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇరువురి కుటుంబ సభ్యులకు గొడవలు జరుగుతున్న తరుణంలో కోటమ్మ కొడుకు రమేష్, కుటుంబ సభ్యులు హరిచంద్ర చేతిలో తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సంబంధించి ఆంధ్ర రాష్ట్రంలోని మాచర్ల మండలం రైట్ బ్యాంకు పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదైంది. దీంతో హరిచంద్ర ప్రాణ భయంతో ఆంధ్రా ను వదిలిపెట్టి తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా కనగల్ గ్రామంలో కూలి పని చేసుకుంటూ భార్య పిల్లలతో నివాసముంటున్నాడు. అప్పటినుండి కోటమ్మ, బ్రహ్మం లు హరిచంద్ర పై పగ పెంచుకొని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని అవకాశం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో మృతుడు హరిచంద్ర ప్రతినెల కనగల్ నుండి నాగార్జునసాగర్ కు వచ్చి ఆంధ్రప్రభ నుండి వచ్చే పెన్షన్ డబ్బులు తీసుకుని వెళుతున్నాడు.ఈ విషయం తెలుసుకొని ఈ నెల 2వ తేదీన హరిచంద్ర పెన్షన్ పైసల కోసం సాగరకు రాగా పశు వేముల గ్రామపంచాయతీలో కంప్యూటర్ ఆపరేటర్ నాగయ్య ద్వారా విషయం తెలుసుకొని నిందితులు బెజవాడ వెంకటేశ్వర్లు అలియాస్ వెంకన్న, పండ్ల కోటేశ్వరరావు అలియాస్ కోటి, బెజవాడ కోటమ్మ పోచమల్ల మహేష్ భార్గవ్, నేలపట్ల భాస్కర్ లు నాగార్జునసాగర్ హిల్ కాలనీ ఇందిరా గాంధీ బొమ్మ వద్ద హరిచంద్రను కిడ్నాప్ చేసి కారులో తీసుకొని వెళ్లారు. అదే రోజు హరిచంద్రను హత్య చేశారు. హత్యలో పాల్గొన్న నిందితుల కోసం వెతుకుతుండగా ఈ నెల 8వ తేదీన వీరేందర్ని అదుపులోకి తీసుకొని వీరికి ఆశ్రయమిచ్చిన నేలపట్ల బ్రహ్మం మట్టపల్లి కోటేశ్వరరావు లను అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. వీరిలో బెజవాడ వెంకటేశ్వర్లు పరారీలో ఉన్నాడు. బుధవారం నిందితులను రిమాండ్‌కు తరలించారు. వీరితోపాటు హత్యకు ఉపయోగించిన మారుతి స్విఫ్ట్ డిజైర్ కార్ ను, రెండు ద్విచక్ర వాహనాలను,10 సెల్ ఫోన్లను, రెండు కత్తులను స్వాధీనపరచుకున్నట్లుగా తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సీఐ శ్రీను నాయక్, ఎస్ ఐ లు సంపత్, వీరబాబు, వీర శేఖర్, సిబ్బంది హేమంత్, వెంకన్న, రామకోటి, జావిద్,ప్రశాంత్,రాంప్రసాద్ శ్రీకాంత్ నరసింహ లను అభినందించారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

- కలెక్టర్ ఇలా త్రిపాటి
- తహసీల్దార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ - నిడమనూరు

ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో నూతన రేషన్ కార్డుల ప్రక్రియ రేషన్ కార్డుల్లో పేర్లు నమోదు చేయడం, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించడం ,ధరణిలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ క్రిష్ణయ్యకు సూచించారు. కల్యాణ లక్ష్మి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పనులు పూర్తి చేయాలని మీసేవ ద్వారా వచ్చే దరఖాస్తులను అప్డేట్ అయ్యే విధంగా చూడాలని పేర్కొన్నారు. మండలంలో ఏర్పాటుచేసిన ఐకేపీ కేంద్రాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కాంటాల ద్వారా పూర్తిచేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్న ఆమె శిదిలావస్థ స్థితి లో బిల్డింగ్ పరిశీలించి మండల వైద్యాధికారి అరవింద్ ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. నూతన భవనాన్ని త్వరగా ప్రారంభించేలా కాంట్రాక్టర్కు సూచించాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగ నిర్వహణలో అలసత్వం వహించకుండా విధి నిర్వహణ బాధ్యతగా ఉండేలా సిబ్బంది పని చేయాలని కోరారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సందీప్, ఫార్మసిస్ట్ జలీల్ పాషా పాల్గొన్నారు

ఉపాధికూలీలకు పెండింగ్‌లో ఉన్న డబ్బులను వెంటనే ఇవ్వాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఉపాధికూలీలకు పెండింగ్‌లో ఉన్న డబ్బులను వెంటనే ఇవ్వాలని సీపీఐ యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట వారు మాట్లాడుతూ ఉపాధి కూలీల సమస్యలను తెలుసుకోవడానికి వెళ్లామని, ఉపాధి కూలీలకు నెలల కొద్దిగాపైసలు రాక ఇబ్బంది పడుతున్నారన్నారు. వందల మంది ఉపాధి కూలీలకు గడ్డపారలు, తట్టలు, పారలు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు.. ఉపాధి కూలీలకు ప్రతి ఒక్కరికి పని చేసే వారికి జాబ్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం భాగంగా ఆత్మీయ ఇద్దరమ్మా భరోసా కింద గుంట నుండి ఎకరం వరకు కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇవ్వాలని కోరారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇంటి స్థలాలు పేదలకు రేషన్ కార్డ్స్ వృద్ధాప్యంలో ఉన్నవాళ్ళకు పింఛన్లు అరులైన వికలాంగులకు అర్హులైన వారికిపెన్షన్లు ఇవ్వాలని, కూలీలకు రోజుకు కనీస వేతనం రూ.400 ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో చెక్క సబిత, రజిని, జాప సరిత, లావణ్య, పల్లెపాటి నరసింహ, ఆకిటి కనకయ్య, మేకల రాజయ్య, వాకిటి వెంకటేష్, పల్లెపాటి లక్ష్మి ఎల్లమ్మ పాల్గొన్నారు.

ప్రజాపాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం

- ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజాప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు.బుధవారం స్థానిక బీర్ల నివాసం వద్ద నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన 470 మంది లబ్ధిదారులకు చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాని విధంగా ఆలే ర్ నియోజకవర్గం అత్యధికంగా సీఎం రిలీఫ్ ఫండ్లు వచ్చాయన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఇచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్లను ఒక్క ఏడాదిలో కాంగ్రెస్ హయం లో ఇచ్చామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు న్యాయం చేకూర్చేలా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు.500 రూపాయలకే గ్యాస్ సిలిండరిస్తున్నామన్నారు.అర్హులైన వారందరికీ రేషన్ కార్డు అందజేస్తున్నామన్నారు.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు .ప్రభుత్వ పథకాలను చివరి లబ్ధిదారునుకి అందజేస్తామని రైతు సంక్షేమం కు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని ఇప్పటికే రైతులకు రుణమాఫీ,సన్న బియ్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 120 చెరువులు నింపిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు .గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు కమీషన్లు తీసుకుని చరిత్ర ఉందని తమ ప్రభుత్వంలో లబ్ధిదారులతో స్వయంగా చెక్కులు అందజేస్తూ ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా చెక్కులు అందజేస్తు న్నామన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మెన్‌తో పాటు కాంగ్రెస్ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

భువనగిరి మార్కెట్‌కు వస్తున్న ధాన్యం

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం
- 25 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- ప్రయివేట్‌కు ధాన్యం అమ్ముకుంటున్న రైతులు
- అదునుగా తీసుకుని ధర తగ్గిస్తున్న వ్యాపారులు
- క్వింటా రూ.1,880 నుంచి రూ.1,950 వరకు చెల్లింపు



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి వ్యవసాయ మార్కెట్ కు పెద్ద ఎత్తున ధాన్యం తరలివస్తుంది ప్రభుత్వము కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటను వేస్తే ఒకవైపు భూగర్భ జలాలు తగ్గి సగము పంటలు వెళ్లిపోయాయి. మరో ఐదు శాతం అకాల వర్షాలతో నేలకొరిగాయి. ఉన్న ధాన్యాన్ని అమ్మకం చేద్దామంటే ప్రభుత్వం మీటింగ్ ల వరకు అన్నీ చెబుతున్న క్షేత్రస్థాయిలో పనులు జరగడం లేదు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో పూర్తిగా జాప్యం చేస్తున్నారు. దీన్ని ఆసరా చేసుకున్న ప్రైవేట్ వ్యాపారులు రైతులకు కల్లాల దగ్గరనే కొనుగోలు చేస్తామని చెప్పి తక్కువ ధర చెల్లిస్తూ అందిన కాడికి దండుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలోని ఆత్మకూరు అడ్డగూడూరు గుండాల మండలంలో మాత్రమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.

లక్ష్యం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు

యాసంగిలో జిల్లా వ్యాప్తంగా 2,75,315 ఎకరాల్లో వరి సాగైంది. సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. అందులో 4.50 లక్ష మెట్రిక్ టన్నులు సేకరనపై లక్ష్యంగా పెట్టుకున్నారు.

కొనుగోలు కేంద్రాలు 372, ప్రారంభించినవి 25

టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశం చారు. అందుకు అనుగుణంగా 372 కొనుగోలు కేం ద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈనెల మొదటి వారంలోనే కేంద్రాలన్నీ తెరుస్తామని అధికారులు ప్రకటించారు.కేవలం మొదట 12 చోట్ల మాత్రమే ప్రారంభించారు. అనంతరం మరో 15 చోట్ల ప్రారంభించారు.అన్నిచోట్ల కూడా ధాన్యం కాంటా వేయడం లేదు.ఓ వైపు కొనుగోళ్ల ప్రారం భించకపోవడం, మరోవైపు అకాల వర్షాలు భయం తో రైతులకు మరోదారి లేక ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. ఇదే అదనుగా వ్యాపారులు ధర తగ్గిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటా రూ.2,320 ఉండగా రూ.1.800 నుంచి రూ.2.000 వరకు చెల్లిస్తున్నారు. 5 కిలోల వరకు తరుగు తీస్తున్నారు. నష్టం వస్తున్న ధాన్యాన్ని ఎదురుచూడలేక వ్యాపారులకు అమ్ముకోవడానికి రైతులకు మొగ్గు చూపుతున్నారు. వ్యాపారి బస్తా ధాన్యం 66 కిలోలు కాంటా వేసి 64 కిలోలకే లెక్కకట్టించాడు. బస్తా బరువు కిలో, తరుగు కింద కిలో కట్ చేశాడని, హమాలీ చార్జి వందకు రెండు రూపాయల చొప్పున కట్ చేసి మిగతా డబ్బులు చెల్లిం చాడని రైతు వాపోయారు. .

తూకంలోనూ మోసం

గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, మోత్కూరు, మోటకొండూరు ఆత్మకూర్(ఎం), వలిగొండ, భువ నగిరి, యాదగిరిగుట్ట మండలాల్లో ముందుగానే వరి కోతలు మొదలయ్యాయి. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులు నేరుగా కళ్లాల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేస్తు న్నారు. ఎలక్ట్రానిక్ కాంటాలకు బదులు తూకం కాంటాలు వేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. మార్కెటింగ్, సివిల్ సప్ లై తూనికలు కొలతల అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు.

కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి
వెంటనే ఎగుమతి చేయించాలి

జిల్లాలో పూర్తిస్థాయిలో వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అకాల వర్షాల రీత్యా కొనుగోలుకేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని తూకం వేసి వెంటనే ఎగుమతి చేసి గోదాములకు తరలించాలని కోరుతున్నారు.

గాంధీని అంబేద్కర్‌ను అవమాన పరుస్తున్న అమిత్ షా

- దేశంలో విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ
- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



మహాత్మాగాంధీని, అంబేద్కర్‌ను భారత రాజ్యాంగాన్ని కేంద్రంలోని బీజేపీ, కేంద్ర మంత్రి అమిత్ షా అవమానపరుస్తున్నారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి విమర్శించారు. బుధవారంజై బాపు, జై బీం, జై సంవిధాన్ కార్యక్రమం భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కోఆర్డినేటర్ సంధ్యారెడ్డి మాట్లాడారు. బీజేపీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, పిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, గ్రంథాలయ సంస్థల జిల్లా అధ్యక్షులు అవేస్ చిస్తి, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

సామాజిక సంఘీభావ నిధి విరాళాల సేకరణ

నతెలంగాణ- క్లాక్ టవర్



సామాజిక న్యాయసాధన క్యాంపియన్ ఈ నెల14 వరకు జరుగే కార్యక్రమాల్లో భాగంగా సామాజిక ఉద్యమాలను బలపరచడం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో సామాజిక సంఘీభావ నిధి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం సీఐటీయూ నలగొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో సంక్షేమ భవన్లో కార్మికులు,ఉద్యోగుల నుండి సేకరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ. ప్రపంచంలో ఎక్కడ లేని కుల వ్యవస్థ మన భారతదేశంలో ఉన్నది. శాస్త్ర సాంకేతిక రంగంలో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషమన్నారు. దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం పాలకవర్గాలు కార్మిక వర్గంలో సున్నితమైన ఈ అంశం ముందుకు తెస్తున్నారు. దాంతో కార్మిక వర్గం ఐక్యతను విచ్చిన్నం చేసి దోపిడి వర్గాల తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ. ఈ నెల10న విమల రణదీవ్ జయంతిని, 11న జ్యోతిరావు పూలే జయంతి, 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో సెమినార్లు,సదస్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి బాణాల. పరిపూర్ణాచారి , జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివొజు సైదాచారి, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ ,కోట్ల అశోక్ రెడ్డి పాక లింగయ్య గుండాల నరేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి
- తుమ్మడంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

నవతెలంగాణ - నిడమనూరు



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తుమ్మడం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉండేలా అనేక కార్యక్రమాలను ప్రారంభించిందని పేర్కొన్నారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో డబల్ బెడ్ రూమ్ లో పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తుమ్మడం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి గ్రామంలో అర్హులైన 260 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా అందిస్తుందని పేర్కొన్నారు. యడవల్లి రంగసాయి రెడ్డి ఆశలను కొనసాగిస్తామని ప్రజలంతా అండగా నిలవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు వల్లపు రెడ్డి నాయకత్వంలో తుమ్మడం గ్రామాన్ని మరింత అభివృద్ధి వైపు తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తంగసాయిరెడ్డి పేరును పెట్టే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు యడవల్లి వాల్లబ్ రెడ్డి హౌసింగ్ పీడీ రాజ్ కుమార్ ఎంపీడీవో రమేష్ ఎంపీ ఓ కేదార్నాథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం నాయకులు నూకల వెంకటరెడ్డి నందికొండ మట్టారెడ్డి కొండ శ్రీనివాస్ రెడ్డి ముంగి శివమారయ్య నర్సింగ్ విజయకుమార్ బుర్రి వెంకన్న గంగుల శ్రీను పంచాయతీ కార్యదర్శి గంగుల లింగయ్య పోతుగంటి కోటయ్య సిద్ధపంగు సైదులు తదితరులు పాల్గొన్నారు.

యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 14 నుండి ఏప్రిల్ 20 వరకు నిర్వహించనున్న యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అమరేందర్ కోరారు. బుధవారం మండలకేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి,ఎస్సై జగన్,పీహెచ్సి డాక్టర్ రవీనా ప్రచార కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ వద్దు మన కుటుంబాల ఆరోగ్యం ముద్దు అనే నినాదంతో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్రను నిర్వహించడం శుభ చూసికమన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షుల దొంతగొని అమరేందర్ గౌడ్,మండల కార్యదర్శి గాజుల మహేష్, మాజీ జిల్లా కమిటీ సభ్యులు సూర్వి కిరణ్, నాయకులు జోకు మహేష్,బోయిన మల్లేష్,ఐత రాజు లింగాస్వామి,కొత్త మహేష్,ముంత సాయి, తదితరుల పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- మాల్ మార్కెట్ చైర్‌పర్సన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మాల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ బక్క శ్రీనివాసుతోకలిసి ప్రారంభించి ఆమె మాట్లాడారు .తాలు, మట్టి పెల్లలు లేకుండా,ధాన్యాన్ని ఆరబెట్టుకొని తెచ్చి అమ్ముకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మెన్ నక్క శ్రీనివాస్ యాదవ్, ఏపీఎం వెంకట్,సీసీ శ్రీశైలం,ఏ ఈ ఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ లు పాశం సురేందర్ రెడ్డి,మేతరి యాదయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ బాయికడి కొండల్,సంఘ బందం అధ్యక్షురాలు బొజ్జ రమ్యమాజీ సర్పంచ్ లు మాడెం శాంతమ్మ వెంకటయ్య, లుడాదయ్య,వెన్నమ్మళ్ల నర్సింహ,కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలయ్య,గ్రామశాఖ అధ్యక్షులు శేఖర్ పాల్గొన్నారు. .

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | ఏప్రిల్ 10, 2025 | www.navatelangana.com

ఐఎన్‌టీఎస్‌ఓలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

జాతీయస్థాయిలో జరిగిన ఐ ఎన్ టి ఎస్ ఓ లో పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు ఈ సందర్భంగా నల్గొండ జోన్ ఆర్ఐ సుజిత మాట్లాడుతూ పాఠశాలకు చెందిన ఎస్ రుషినంద్ లాప్టాప్ ను, కే.అన్విత ట్యాబును గెలుపొందడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 296 మంది విద్యార్థులు గోల్డ్ మెడలను మెరిట్, సర్టిఫికెట్లను పొందాలని తెలిపారు. చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల బృందం అభినందించారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య డీజీఎం సుధాకర్ కోఆర్డినేటర్ నాగేంద్ర, డీన్ ఉపేందర్, ఇంచార్జ్ గౌతం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్గొండ పట్టణంలోని డీవీకే రోడ్డులో గల మునుగోడు క్రాస్ రోడ్ ఎదురుగా బుధవారం పల్స్ మల్టీస్పెషల్టి హాస్పటల్ ను మున్సిపల్ మాజీ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన వైద్య సేవలు ఇతరత శస్త్ర చికిత్సలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లా వెంకట్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్ మార్కెటింగ్ డైరెక్టర్ దేశిడి రాజు గౌడ్, వజ సతీష్ పానుగంటి సాయికృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నర్రా రాఘవరెడ్డి సేవలు మరువలేనివి

- **సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్**

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జన హృదయ నేతగానే కాకుండా ప్రజా కళాకారుడి గా ప్రజల సమస్యల పరిష్కారానికి జీవితం అంతా కృషి చేసిన కా, నర్రా రాఘవరెడ్డి సేవలు మరువలేనివి అని సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ అన్నారు.చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో నర్రా రాఘవరెడ్డి పేరున కవి ఏబూషి నర్సింహా రాసిన పాటల సీడీని బుధవారం ఆవిష్కరించిన సభలో ఆయన మాట్లాడారు. రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో గేయ రచయిత అంబటి వెంకన్న తో పాటు పాల్గొని ఆవిష్కరించారు.పల్లెలలో ప్రజల బాధలు కళ్ళార చూసిన రాఘవరెడ్డి పల్లె సుద్దుల ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరిచేవారని కొనియాడారు.చట్ట సభల్లో ప్రజల గొంతు వినిపించిన రాఘవరెడ్డిని ఉమ్మడి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు మరిచిపోలేరని చెప్పారు. రచయిత అంబటి వెంకన్న మాట్లాడుతూ ప్రజల పక్షపాతి, ఎర్ర జెండా ముద్దుబిడ్డ నర్రా రాఘవరెడ్డి గురించి ఎంత చెప్పినా తక్కువే అని అన్నారు.చింతపల్లి క్రిష్టయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్,జిట్ట సరోజ, నర్రా ప్రవీణ్‌రెడ్డి, వేణు గోపాల్‌రెడ్డి,బూరుగు గోపి క్రిష్ణ మండల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి,నర్రా కిశోర్ రెడ్డి,రాచకొండ శ్యాం సుందర్, శీలా రాజయ్య, బూరుగు శ్రీను, శంకర్, క్రిష్ణ వేణి, విజయ్ కుమార్, రాచకొండ అండాలు, రమేష్, శేఖర్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలలో..



భువనగిరిలో..

కేతపల్లి : కామ్రేడ్ నర్రా రాఘవరెడ్డి నేటి తరానికి ఆదర్శ నేత అని కేతుపల్లి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నర్రా రాఘవరెడ్డి తొమ్మిదవ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కేతేపల్లి మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మాట్లాడుతూ నర్రా రాఘవరెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కోట లింగయ్య ,చౌగొని నాగయ్య ,అంతోనమ్మ , రాధిక చౌడయ్య ,బాల జ్యోతి ,సుదీప్తి ,శిరీష, మహిమ ఆండాలు పాల్గొన్నారు.



కేతెపల్లిలో..

నల్లగొండ :నిజమైన ప్రజాప్రతినిధి అంటే ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అలాంటి నాయకులలో మన నర్రా రాఘవరెడ్డి గారు ఒకరని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం తిప్పర్తి లో నర్రా రాఘవరెడ్డి భవన్ లో నర్రా రాఘవరెడ్డి గారి 10వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటితరం నర్రా రాఘవ రెడ్డి గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధి అంటే నర్రా రాఘవరెడ్డి లాగా నిబద్ధత కలిగి ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మన్నెం బిక్షం మండల కమిటీ సభ్యులు భీమగాని గణేష్ అకిటి లింగయ్య పోకల శశిధర్ మంత్రాల మంగమ్మ మాలి భార్గవి అశోక్ రెడ్డి ఝాన్సీ శరత్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

నర్రా రాఘవరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ

భువనగిరి: ప్రధాన శాసన సభా పక్ష నేతగా నర్రా రాఘవరెడ్డి తనదైన పాత్ర పోషించి నేటితరం కమ్యూనిస్టులకు ,అదేవిధంగా ప్రజాప్రతినిధులకు ఆదర్శప్రాయమైన నాయకుడని, ఆయన ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకుపోవడంలో ముందుండాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ అన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో నర్రా రాఘవరెడ్డి పదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వారు పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. ఆరుసార్లు శాసనసభకు ప్రధాన భూమిక పోషించి శాసనసభలో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడన్నారు. అసెంబ్లీలో పిట్టకథలతో అందరినీ ఆకట్టుకునే గొప్ప నాయకుడు అని వారు అన్నారు. నర్రా రాఘవరెడ్డి జీవితం నేటి తరం కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయమన్నారు.ఆయన ఆశయ సాధన కోసం యువత ముందుకు వచ్చి రోజురోజుకు పెరుగుతున్న మతోన్మాదం, కుల వివక్షపై పోరాటాలు చేయాలని కోరారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజల మీద ధరలభారాలు మోపి అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి తప్ప ప్రజలకు మేలు చేసే పరిస్థితులు లేవన్నారు. ఈ నేపథ్యంలో నర్రా రాఘవరెడ్డి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ప్రజా పోరాటాలు నిర్వహించడంలో ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరిపాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, ప్రజాసంఘాల నాయకులు వడ్డేబోయిన వెంకటేష్, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదయ్య గడ్డం ఈశ్వర్, దండు గిరి, ధ్యానబోయిన సత్యనారాయణ పాల్గొన్నారు.

ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైపులైన్ బాధితులతో ఆర్డీఓ సమావేశం

- **సమావేశంలో రసాభాస** • **ఎకరానికి రూ.24 లక్షలు ఇస్తామన్న ప్రభుత్వం**
- **శివగంగా లిఫ్ట్ నష్టానికి బాధ్యత ఎవరిదని నిలదీసిన రైతులు**
- **భూసేకరణ జరగలేదు ..శివగంగా లిఫ్ట్‌తో మాకు సంబంధం లేదన్న ఆర్డీఓ**

నవతెలంగాణ-చింతలపాలెం

మండలకేంద్రంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ చింతలపాలెం బాధిత రైతులతో బుధవారం ఆర్డీవో సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులకు కింది పొలాలకు సైతం నీళ్ల అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం తీసుకొచ్చిందని అందులో భాగంగా భూ సేకరణ చట్టం 2013 అనుసరించి చింతలపాలెం పైప్‌లైన్ బాధ్యత రైతులతో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రైతులకు ఉన్న ప్రతి అనుమానాలకు వివరణ ఇవ్వడానికి వచ్చానని, ఇక్కడ ఉన్న రెవెన్యూ వ్యాల్యూ ప్రకారం ప్రభుత్వం ఎకరానికి రూ.24 లక్షల వరకు నష్టపరిహారం అందిస్తుందని తెలిపారు.అదిగాక పొలంలో బోర్లు ఉన్న చెట్లున్న ప్రహరీ ఉన్న ప్రతిదానికి వాల్యుయేషన్ చేయించి నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు.అనంతరం రైతులు మాట్లాడుతూ తమ పొలాల్లో ఇప్పటికే శివగంగా లిఫ్ట్ పోయి ఉన్నందున ఆ లిఫ్ట్‌కు ఎటువంటి నష్టపరిహారం తీసుకోనందున ఆ లిఫ్ట్ కింద పోయిన భూమికి కూడా నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా కొంతమంది రైతులు డిమాండ్ చేశారు.మరి కొంతమంది రైతులు గుంట భూమికి రూ.3 లక్షల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు.ఎక్కువ శాతం మంది రైతులు తమకు ఈ లిఫ్ట్ లైన్‌కు భూమి ఇవ్వమని అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమంటూ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మండలకేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ రంగాచారి, గ్రామపెద్దలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న కలువల సృజన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణ రాష్ట్రం నుండి జిల్లా లీడ్ బ్యాంకులో ముద్ర లోన్ పొంది ఉత్తమ ప్రతిభ ప్రదర్శన కనపరిచిన హుజూర్‌నగర్ పట్టణానికి చెందినకలువల సృజన సురేష్‌రెడ్డి ఈనెల 7వ తేదీన ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం తీసుకున్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో సాయిబాబా థియేటర్ వెన్నెల శారీ సెంటర్ నిర్వహిస్తున్నారు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న సృజనను పలువురు అభినందించారు.



కేఎన్.మూర్తి మృతి సీఐటీయుకు తీరనిలోటు

- **సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా**

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలోని వంశీ రబ్బర్ కంపెనీ కార్మిక నాయకుడు కేఎన్.మూర్తి మృతి సీఐటీయుకు తీరని లోటు అని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఆయన స్వగృహాన్ని సందర్శించి, భౌతికకాయంపై సీఐటీయు జెండా కప్పి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ కేఎన్.మూర్తి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడని తెలిపారు. వంశీ రబ్బర్ కంపెనీలో 1996 సంవత్సరంలో చేరి అక్కడి కార్మికుల సమస్యల సాధన కోసం పోరాడి కార్మిక సంఘం నిర్మాణానికి ఎంతో కృషిచేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మాజీ కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, సందగల్ల విజయసతీశ్‌గౌడ్, నాయకులు బండారు నర్సింహ, భావండ్లపల్లి స్వామి, తొర్పునూరి మల్లేశ్, యుగంధర్‌రెడ్డి, బి.మల్లేశం, కొత్త సత్తయ్య, బత్తుల రమేశ్, వెంకటేశ్వర్లు, బోరెం కృష్ణారెడ్డి, గోపాల్‌రావు, బాతరాజు దశరథ, గణేశ్, ఆమనగంటి శంకర్, కలకుంట్ల శివ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు.మండలంలోని ఐకేపీ ఆధ్వర్యంలోని వెల్లంకి, శోభనాద్రిపురం, లక్ష్మాపురం, పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలైన సర్నేనిగూడెం, సిరిపురం, కొత్తగూడెం, జనంపల్లి గ్రామాలలో కేంద్రాలను స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో భూక్యా యాకుబ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, వైస్‌చైర్మెన్ అంబటి ఉపేంద్ర రవీందర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం రాంప్రసాద్, నాయకులు ఎండి జమీరోద్దీన్, గోదాసు పృథ్వీరాజ్, జెల్ల వెంకటేష్, ఎండి రెహాన్, సాల్వేర్ లింగం, పెద్దగోని వెంకటేశం, అయ్యాడపు నర్సిరెడ్డి, నక్క యాదయ్య, వెంకట్‌రెడ్డి, కోట సుధాకర్ పాల్గొన్నారు.



25 ధాన్యం కొనుగోలుకేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

యాసంగి 2024-25 సీజన్‌లో ధాన్యం సేకరణ సజావుగా జరిపేందుకు అధికార యంత్రాంగం అన్ని చర్యలను తీసుకుంటుంది. ఇప్పటికే ప్రతిపాదించిన 372 కేంద్రాలలో 25 కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. కొనుగోళ్లు కూడా మొదలు అయ్యాయి. ఈ పంట కాలంలో అధిక దిగుబడి రానున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ధాన్యం సేకరణలో నిమగ్నమయ్యారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో బుధవారం జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత కాల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సీజన్ల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, కలెక్టరేట్ లోని, జిల్లా పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. దానికి గాను ప్రత్యేకంగా " 9281423621 " నెంబర్ కేటాయించి, పిర్యాదుల కోసం కొనుగోలు కేంద్రాల ఏజెన్సీ ల ప్రతినిధులు, పౌర సరఫరాల సిబ్బంది, రవాణా కాంట్రాక్టర్ ల నుండి ఒక ప్రతినిధిని కేటాయించామన్నారు. ఇ కాల్ సెంటర్ ద్వారా ధాన్యం కొనుగోళ్లు, రవాణా, చెల్లింపులు తదితర విషయాలపై ఎలాంటి సందేహాలు, పిర్యాదులు ఉన్న సత్వర పరిష్కారం దొరుకుతుందని జిల్లా మేనేజర్ హరికృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమములో జిల్లాలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, జిల్లా మేనేజర్ హరికృష్ణ, సహాయ పౌర సరఫరాల అధికారి రోజా రాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారిణి నీలిమ పాల్గొన్నారు.



బిడ్డ మెరుగైన భవిష్యత్తుకు బలమైన పునాది తల్లి చేతుల్లోనే

నవతెలంగాణ-నకిరేకల్

పుట్టిన బిడ్డ మెరుగైన భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమని ఐసిడిఎస్ సిడిపిఓ అనురాధ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చందుపట్ల మూడవ అంగన్వాడి కేంద్రం, నోముల అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టినరోజు నుండి 1000 రోజుల వరకు ప్రతి బిడ్డలో ఎత్తు, బరువు, రోగనిరోధక శక్తి, మెదడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. శిశువుకు ఆహారంలో ధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు, మాంసాహారం తప్పనిసరిగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, భవాని, ఏపిఎం బి. నరహరి, అంగన్వాడి టీచర్లు నాగమణి, సూర్య కళ, ముత్తమ్మ, పి. నాగమణి, అస్మత్ బేగం, జాజుల లక్ష్మి, సరిత, ఖైరున్నిసా బేగం పాల్గొన్నారు.



ఈనెల 14 లోపు రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

- **కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబిసి ,ఈడబ్ల్యుఎస్ వర్గాలలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కింద ఆర్థిక సహాయం అందించేందుకుగాను ఉద్దేశించి అమలు చేయనున్న రాజీవ్ యువ వికాస పథకానికి ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా, మండల స్థాయి అధికారులతో వివిధ అంశాలపై నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ సందర్భంగా, రాజీవ్ యువ వికాస పథకం పై మాట్లాడుతూ యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకుగాను, గ్రామాలు, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో టామ్ టామ్ నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు.ఈ పథకం కింద వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలకు 21 నుండి 60 సంవత్సరాల వయస్సు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని, వ్యవసాయేతర పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు 21 నుండి 55 సంవత్సరాల వరకు వయస్సున్నవారు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో 1,50,000 వార్షిక ఆదాయం, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో 2 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారు ఈ పథకానికి అర్హులని వెల్లడించారు. దరఖాస్తులు అన్నింటిని పరిశీలించిన మీదట మండల స్థాయి కమిటీ జాబితాను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపిస్తుందని, జిల్లా స్థాయి కమిటీ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జాబితాను పరిశీలించిన అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేస్తుందని ఆమె తెలిపారు. అందువల్ల జిల్లాలోని అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ ఈబీసీ వర్గాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో, బాజ కుంట, చిప్పలపల్లి చిన్న తుమ్మల గూడెం, తిరుమలగిరి, మాండ్ర గ్రామాల్లో బుధ వారం తహసీల్దార్ ఆర్ వెంకటేశ్వర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నా ర్కట్ పల్లి లో జరిగిన కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తరుణ్ మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ , మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్, నాయకులు పుల్లెంల అచ్చాలు, పాశం శ్రీనివాస్ రెడ్డి ,సట్టు సత్తయ్య , వేముల సత్తయ్య , గూడూరు శంకర్ రెడ్డి ,ప్రజ్ఞాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



ప్రజల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ప్రజలు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్ లేకుండా, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రాజాపేట , తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలాల తాహశీల్దార్ కార్యాల యాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ధరణి లో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం వచ్చిన అప్లికేషన్ లను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంట వెంటనే పరిష్కరించి ప్రజలకు అందించాలన్నారు.రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన ఎంక్వయిరీ చేసి దరఖాస్తు దారులకు అందించే విధంగా చూడాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసి అర్హులైన లబ్ధి దారులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ కి ఆదేశాలు జారీ చేశారు.ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నాణ్యత ప్రమాణాలు లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం ఈ నెల 14 వ తేదిన గడువు ముగియునందున్న ప్రజలకు అవగాహన కల్పించి లబ్ధిపొందేలా చూడాలన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్యా నాయక్, సంబంధిత అధికారులకు పాల్గొన్నారు.



నకిరేకంటి నాగరాజుకు డాక్టరేట్

- **నాగరాజుకు అభినందనల వెల్లువ**

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణానికి చెందిన నకిరేకంటి నాగరాజుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రకటించింది. నకిరేకంటి నాగరాజు హిందీ దళిత్ కహానియో మే ఛత్రిత్ దళిత్ జీవన్ కా యతార్థ్ (1980 -2010)కే సందర్భ్ మే అను అంశంపై హిందీ డిపార్టెంట్ హెడ్ ప్రొఫెసర్ మాయాదేవి వాగ్మారే మార్గదర్శకంలో పరిశోధన పూర్తి చేసి రిపోర్ట్ సబ్మిట్ చేసినందుకు స్థానిక నాగార్జున స్కూల్ కరెస్పాండెంట్ నాగరాజు కు ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నాగరాజు స్థానిక ప్రాథమిక విద్యా మొదలుకొని డిగ్రీ డిగ్రీ వరకు ప్రభుత్వ కళాశాలలోని చదువుకున్నారు. రామన్నపేట లో డిగ్రీ పూర్తి చేసిన అనంతరం ఉన్నత విద్యపై ఉన్న ఆసక్తితో సికింద్రాబాద్ లోని పీజీ కాలేజ్, ఓయూలో ఎం.ఏ హిందీ పూర్తి చేసి అనంతరం పిహెచ్.డి పూర్తిచేశారు. యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా సామాజిక న్యాయ పోరాట ఉద్యమాల్లో, మలిదశ తెలంగాణ సాధన ఉద్యమంలో సుదీర్ఘ పోరాటాల్లో చురుకైన పాత్ర పోషించారు. విద్యార్థి రాజకీయాల్లో ముందుంటూనే పరిశోధన కొనసాగించి పూర్తి చేశారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, మిత్రుల సహకారంతో ఊరికి దూరంగా ఉంటూ కష్ట నష్టాలకు నిరుత్సాహపడకుండా, ఒడి దుడుకులను ఎదుర్కొంటూ పట్టుదలతో శ్రమించి పిహెచ్.డి పూర్తి చేశానని ఆయన సందర్భంగా తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో నాగార్జున స్కూల్ స్థాపించి ముందుకు సాగుతున్నారు. పిహెచ్.డి పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నాగరాజు డాక్టరేట్ పొందిన సందర్భంగా కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, బాల్యమిత్రులు ఆయనను అభినందనలతో ముంచెత్తారు.



సాగర్ డ్యామ్‌వద్ద బీఆర్ఎస్ నిరసన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ డ్యాం భద్రత వైజాగ్ సీఆర్‌పీఎఫ్ కేంద్ర బలగాలకు అప్పజెప్పినందుకు నిరసనగా బుధశారం బీఆర్ఎస్ నందికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రమేష్ జి ఆధ్వర్యంలో సాగర్ ప్రధాన డ్యాం గేటు వద్ద నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో సాగర్ ప్రాజెక్టును తెలంగాణ ఎస్‌పిఎఫ్ సిబ్బంది ఎలాంటి సంఘటనలు జరగకుండా చాలా జాగ్రత్తగా భద్రతను కాపాడారన్నారు. అదేవిధంగా ఇప్పటి నుంచి తెలంగాణ ప్రభుత్వం డ్యాం భద్రత తెలంగాణ ఎస్‌పిఎఫ్ సిబ్బందికి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు.కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రభుత్వం సాగర్ డ్యాం నిర్వహణ చేస్తున్నప్పటికీ ఆ రోజుల్లో ఆంధ్ర పోలీసులు తెలంగాణ పోలీసులపై దౌర్జన్యం చేయడం జరిగింది.ఆంధ్ర సీఆర్‌పీఎఫ్ వారి ఆధీనంలో డ్యాం ఉంటే తెలంగాణ ప్రజలకు తెలంగాణ రైతానికి పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లుతుందని మండిపడ్డారు.తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా సంప్రదింపులు చేసుకొని తిరిగి తెలంగాణ ఎస్పీఎఫ్ సిబ్బందికి డ్యాం భద్రత మొత్తము అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లక్ష్మణ్ నాయక్, మక్బుద్,శేఖరా చారి,గాజుల రాము,కాంపల్లి రామస్వామి, యేసు, గడ్డమీది రవి,కృష్ణ, హైమద్ పాల్గొన్నారు.



నిస్పక్ష పాతంగా ఇండ్లులేని పేదవారినే లబ్దిదారులగా గుర్తించండి

- **ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి**

నవతెలంగాణ-పెద్దవూర

నిస్పక్ష పాతంగా అన్ని వర్గాలలో ఇండ్లులేని పేదవారినే లబ్దిదారులగా గుర్తించాలని నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.మండలంలోని పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపికైన కొత్తలూరు లో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కట్టే బోయిన లింగయ్య, నాగమ్మ దంపతులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొదటి దశలో తెలంగాణలో 72,045 ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. మొదటి దశలో పునాదులు తీసి బేస్ మెంట్ నిర్మిస్తే లబ్దిదారులకు లక్ష రూపాయలు అందజేస్తుందని,బేస్ మెంట్ దశలో రూ.లక్ష, గోడలు కట్టిన తరువాత రూ.1.25 లక్షలు, స్లాబ్ పూర్తయ్యాక రూ.1.75 లక్షలు, ఇల్లు పూర్తయిన తరువాత రూ.లక్షను ప్రభుత్వం లబ్దిదారుల బ్యాంకుఖాతాలో జమచేస్తుందన్నారు.కొత్తలూరులో మొదటి విడతలో 34, మండలం లో 2000 లు మంజూరయ్యాయని తెలిపారు. .ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా,మార్కెట్ ఛైర్మెన్ తుమ్మలపల్లి చంద్ర శేఖర్‌రెడ్డి,మండల ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్,మండలతహసీల్దార్ ముందరింటి శ్రీనివాస్,ఎంపీడీఓసుధీర్ కుమార్,మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి,మాజీ జెడ్పిటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి,మాజీ సర్పంచులు వదిరెడ్డి రవీందర్ రెడ్డి, నులక శోభ రమణారెడ్డి పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలుకేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొంపెల్లి గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను బుధవారం మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ ,మునుగోడు రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మెన్‌మక్కెనఅప్పారావు ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాం యాదయ్య , మునుగోడు రైతు ఉత్పత్తి దారుల సంఘం సీఈవో సోమనబోయిన లక్ష్మణ్ , సంఘం డైరెక్టర్లు బండమీద యాదయ్య , టేక్మెట్ల శ్రీరాములు, దొకూరుజోగారెడ్డి, నెల్లికంటి మహేష్ , జీడిమెట్లరామలింగయ్య,ఎడ్ల శ్రీశైలం, మాదరగోని వెంకన్న పాల్గొన్నారు.

దాసిరెడ్డి పిచ్చమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన బత్తుల ఉషయ్య

నవతెలంగాణ-నార్కట్ పల్లి

మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తల్లి దాసిరెడ్డి పిచ్చమ్మ మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో పట్టణ అధ్యక్షులు జెరపోతుల భరత్, మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ దొండ రమేష్, బండ అంజిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు దొండ రమేష్ ,తదితరులు ఉన్నారు.

ప్రోటీన్ల అధ్యయనం అవకాశాల పెన్నిధి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బయో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోటీన్ల అధ్యయనం లో, ఎస్డిఎస్ పేజ్ వెస్టన్ బ్లాటింగ్ విధానంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమ్మి ఖాన్ సంస్థ డైరెక్టర్ కుషాల్ వాంగుడేల్ ప్రతినిధి సత్యం ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులకు రెండు ప్రయోగాలలో మెలుకువలు జాగ్రత్తలను విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ రంగంలో పరిశోధనలకు మంచి భవిష్యత్తు ఉన్నందున విద్యార్థులు ప్రయోగాలలో మెళుకువలు నేర్చుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్ సాగర్, విభాగ అధిపతి డా తిరుమల, డా కే రామచందర్ గౌడ్, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్ధును పరామర్శించిన చెరుకు లింగంగౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని మేటి చందాపురం (ఇందుర్తి) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఊరు పక్క నరసింహ కుమారుడు సిద్ధుకి ఇటీవల యాక్సిడెంట్ లో కాలుకు ఫ్రాక్చర్ అయింది.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ బుధవారం హైదరాబాద్ లోని చిన్మయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సిద్ధుని పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్,శంకర్,నరసింహ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నార్కట్ పల్లి



మండలంలోని చెరువుగట్టు గ్రామ గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం నల్లగొండ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం నందు ఆలయానికి వచ్చే భక్తులకు బాటసారులకు ఎల్లవేళలా చల్లటి మంచినీరు అందుబాటులో ఉండేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ గీతాంజలి . ఎంపీ ఓ సుధాకర్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. వేసవికాలంలో బాటసారుల, దాహార్తుల దాహాన్ని తీర్చేందుకు నార్కట్ పల్లి గ్రామపంచాయతీ తరఫున పట్టణంలోని గ్రామపంచాయతీ వద్ద, నల్లగొండ క్రాస్ రోడ్ లలో స్పెషల్ ఆఫీసర్ గ్రామపంచాయతీ సిబ్బంది తరఫున చలివేంద్రాలను ప్రారంభించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎండి సుభాన్ ఒక ప్రకటనలో తెలిపారు

నేడు సాగర్ బస్తీ దవాఖాన ప్రారంభం

నవతెలంగాణ- నాగర్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని బస్తీ దవఖానను గురువారం స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ప్రారంభించనున్నారు. గతంలో నాగార్జునసాగర్ లోని ప్రభుత్వ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రికి అనుబంధంగా పైలాన్ కాలనీలోని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆసుపత్రి నిర్వహణ ఉండేది. గత కొన్ని సంవత్సరాలుగా ఆసుపత్రి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయింది. దాంతో ఆ ఆసుపత్రి ఆవరణలో, లోపల అసాంఘిక కార్యక్రమాలకు అవాసమైంది. దీంతో 13 లక్షల 60 వేల రూపాయల వ్యయంతో ఆ ఆసుపత్రిని ఆధునికరించినారు. పైలాన్ కాలనీలోని నూతనంగా ప్రారంభించనున్న ఆసుపత్రి వలన కాలనీ పరిధిలోని ప్రజలు, చుట్టుపక్కల తండాలలో ఉండే వారు చిన్నచిన్న ఆరోగ్య సమస్యలకు హిల్ కాలనీలోని కమలానేరు ఏరియా ఆసుపత్రికి రాకుండా పైలాన్ కాలనీలోని బస్తీ దవఖానాలోనే నయం చేసుకునే అవకాశం ఉంటుంది. కొన్ని సంవత్సరంల తర్వాత మూతపడిన ఆసుపత్రినికరించి బస్తీ దవఖాన పేరుతో ప్రారంభించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ లోని అశోక్ నగర్ ఇగనేటెడ్ మైండ్స్ స్కూల్ నందు ఎన్ ఎస్ యూ ఐ ఆవిర్భావం దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఆరిఫ్ స్కూల్ లో ఉత్తమ్ ప్రతిభ కానుపర్చిన విద్యార్థులకు కానుకలు అందచేశారు ఆరిఫ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుంచే విద్య తో పాటు అన్ని ఆక్టివిటీస్ లో చురుకుగా పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమం లో కామాలుద్దీ, విజయ్ రామరాజు, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

కట్టలు పోయి పెట్టి మహిళలు నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ



గ్యాస్ ధర పెంపుకు నిరసిస్తూ సిపిఎం ఆధ్వరంలో బుధవారం సాయంత్రం మిర్యాలగూడ మండలంలోని చిల్లాపురం గ్రామంలో కట్టెలు పొయ్య వెలిగించి మహిళలు నిరసన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరలు పెరగడం వల్ల కట్టెల పొయ్యి దిక్కు అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవి నాయక్ మండల నాయకులు మహిళలు ఉన్నారు.

వంట గ్యాస్‌ను తలపై పెట్టుకోని నిరసన వ్యక్తం చేస్తున్న ఎంసీపీఐయూ నాయకులు

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో రాస్తారోకో

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని యాదగార్‌పల్లి గ్రామంలో వంట గ్యాస్‌ను తలపై పెట్టుకోని రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎంసీపీయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై రూ.50 గ్యాస్ ధరను పెంచి మరో భారం మోపిందని ఆరోపించారు. పీఎంయువై కింద సబ్సిడి పొందుతున్న లబ్ధిదారులపై, సబ్సిడియేతర వినియోగదారులపై భారం పడునుందని అన్నారు. ఇప్పటికే దేశంలో నిత్యం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సతమతమవతున్న సాధారణ ప్రజలు మోడి ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతికూల ఆర్థిక వాణిజ్య పరిస్థితుల నేపథ్యంలో మోడి ప్రభుత్వం ధరల పెంపు తీసుకోవడం జరిగిందని, వెంటనే ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలన్నారు. లేనట్లయితే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సైదమ్మ, కాశీ, జ్యోతి, కిరణ్, వీరన్న, ఇమ్మానియేల్, మౌనిక, ఆశీర్వాదం, ముత్తయ్య, ప్రశాంత్, బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పై రూ.50 , పెట్రోల్ , డీజిల్ పై రెండు రూపాయలు , ఎక్సైజ్ టాక్సీ ధరలు పెంచడాని నిరసిస్తూ మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు . ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి , మండల కార్యదర్శి చాపల శ్రీను మాట్లాడుతూ పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి మందుల పాండు , మండల కార్యవర్గ సభ్యులు దుబ్బ వెంకన్న , పట్టణ కార్యదర్శి కురుమర్తి ముత్తయ్య , బండారు శంకర్ , ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెల్లం శివయ్య , బీసీ సంఘం మండల అధ్యక్షులు ఈదులకంటి కైలాస్ , తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ

నవతెలంగాణ-పెద్దవూర

అనుముల ఐసీడీఎస్ పరిధిలోని పెద్దవూర మండలం చల్లకుర్తి సెక్టారు పరిధిలోని మల్లవాని కుంట అంగన్వాడీ



కేంద్రం లో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమం సూపర్ వైజర్ గౌసియా బేగం, అంగన్వాడీ టీచర్ అనసూర్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిరుధాన్యాల గురించి వాటినుండి అందే పోషణ గురించి గర్భిణీ మహిళలకు, యుక్త వయస్సు మహిళలకు బాలికలకు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడి పరిధిలో గల మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను తెలియజేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క మహిళలు రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు త్రుణ ధాన్యాలలో ఐరన్ పిండిపదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

చండూరు :మండల పరిధిలోని ఉడతల పల్లి దుబ్బగూడం గ్రామాలలో ఐసిడిఎస్ అంగన్వాడి సెంటర్ లో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు , పిల్లలకు, తల్లులకు, గర్భిణీ స్త్రీలకు, బలామృతం, పప్పు, గుడ్లు, ఆకుకూరలు, వంటివి సరైన పోషకాహారల గురించి అవగాహన, కిషోర బాలికల రక్తహీనత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శైలజ, శారద,ఆయా, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు పాల్గొన్నారు.

పీఏపల్లి విద్యుత్ ఇన్‌చార్జి ఏఈగా రమేశ్

నవ తెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి



ఉమ్మడి మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద గల విద్యుత్ ఉప కేంద్ర నూతన ఇన్చార్జి ఏఈ గా గంగసాని రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ఉమ్మడి మండలంలో విద్యుత్ సమస్యల నివారణకు సహొద్యోగుల సహకారంతో కృషి చేస్తానన్నారు.ప్రజలు సహనంతో సహకరించాలన్నారు. ఇక్కడ ఏఈ గా విధులు నిర్వహించిన ఓర్సు కావ్య నల్గొండ కన్స్ట్రక్షన్ కు బదిలీ కావడంతో ఇక్కడే సబ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ కు ఇన్చార్జి ఏఈ గా బాధ్యతలు అప్పగించారు.

డిగ్రీ పరీక్షలను నిర్వహించలేమని ప్రయివేట్ కళాశాల యాజమాన్యాల నిరసన

నవతెలంగాణ - నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి.



మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయ పరిధి లోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు విద్యార్థుల తరపున ప్రభుత్వము చెల్లించు ఫీజుల ద్వారా మాత్రమే నడుపబడుతున్న డిగ్రీ కళాశాలలకు గత 4 సంవత్సరాల ఆర్పీఎఫ్ , ఎం టి ఎఫ్ చెల్లించకపోవడం వలన, చాలా మంది పేద విద్యార్థులుయాజమాన్యాలు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నామని త్వరలో జరగబోయే డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించలేమని నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎదుట డిగ్రీ కళాశాల యాజమాన్యాలు అధ్యాపకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిగ్రీ ప్రైవేట్ కళాశాల జిల్లా అధ్యక్షులు మారం నరేందర్ రెడ్డి మాట్లాడుతూగత9 నెలలుగా వివిధ రూపంలో నిరసన తెలియజేసినప్పటికు ప్రభుత్వం నుండి స్పందన లేదు. గతకొన్ని నెలలుగా రాష్ట్రంలో ని కొన్ని జిల్లాలకు మాత్రమే కొంతమేరకు నిధులు విడుదల చేసారు,కానీ మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని ఉమ్మడి నల్లగొండ జిల్లా కు చెందిన కళాశాలలకు ఫీజు బకాయిలు చెల్లించడంలేదు. రాష్ట్రంలో నల్లగొండ జిల్లాలోని విద్యార్థులు పై వివక్షచూపుతున్నారు. అని ఆవేదన వ్యక్తం చేశారు.నిస్సాయ పరిస్థితిలో కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు గత 6 నెలలుగాజీతాలు , భవన యజమాన్యాలకు అద్దె చెల్లించడం లేదన్నారు..కావున కళాశాల సిబ్బంది సహాయనిరాకరణ , భవన యజమాన్యాల వేధింపులకారణంగా త్వరలో జరుగబోయే డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించే స్థితిలో లేమని మానిస్సాహయతను తెలియజేస్తున్నాము. యూనివర్సిటీ వి.సి రిజిస్ట్రార్లకు వినతి పత్రాలు సమర్పించారు. నిరసన కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి సైదారావు, కోశాధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

పేద ప్రజల చెంతకే వైద్యం: డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

గ్రామీణ ప్రాంత పేద ప్రజల గుండె సమస్యలు తెలుసుకోవడానికి ఈసీజీ పరికరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్,



కార్యనిర్వాహక అధ్యక్షుడు నేర్మట సతీష్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ ఆర్ సెంటర్లో గల గ్రామీణ సుశ్రుత వైద్యుడు పేర్ల పరమేష్ ప్రథమ చికిత్స కేంద్రంలో నల్గొండ సూర్య హాస్పిటల్ ఎండి జనరల్ సర్జన్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ఈసీజీ పరికరాన్ని ఏర్పాటు చేసి దాని పనితీరుపై అవగాహన కల్పించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడమే తన లక్ష్యమని డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తేరా మణిపాల్ రెడ్డి,నాయకులు ఘణపురం శంకర్,యర్ర ముత్తయ్య,వంగాల శ్రీనివాస్ రెడ్డి, సంకు జానా రెడ్డి,బి.కొండల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,బి.మహేందర్,పేర్ల లక్ష్మయ్య, గోవర్ధన్,కోటి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని విజయ గార్డెన్ లో నేడు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరవుతారని,మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు సకాలంలో సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.